# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 13 జనవరి 2026 | ■ 16 పేజీలు



16



## వసంత పంచమి వేడుకలకు సీఎంకు ఆహ్వానం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) యాజమాన్యం అందులో పని చేసిన కార్మికుల ఉసురు పోసుకుంటోంది. నష్టాల పేరుతో నిబంధనలకు విరు ద్ధంగా కంపెనీని మూసివేయడమే గాకుండా కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యం గాలికొదిలింది. వేతన బకాయిలు కూడా చెల్లించకుండా ముప్పు తిప్పలు పెడుతోంది. కంపెనీ ఆధీనంలో ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ఫ్యాక్టరీని విచ్ఛిన్నం చేసి వాటిని విక్రయించడం ద్వారా ఒకేసారి వందల కోట్లు గడించే ఆలోచనతో యాజమాన్యం కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటంతో నాలుగైదేళ్లుగా కార్మికులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ (ఏసీసీ) లిమిటెడ్ 1957లో మొదటి సారిగా మంచిర్యాల పట్టణంలో తమ శాఖను ప్రారంభించింది. ఆ సమయంలో యాజమాన్యం 200 ఎకరాలను కొనుగోలు చేసి కంపెనీని స్థాపించింది. ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం మరో 238 ఎకరా లను భూ సేకరణ చట్టం కింద సేకరించి ప్లాంటు యాజమాన్యానికి అప్పగించింది. కంపెనీని స్థాపించిన సమయంలో యాజమాన్యం 1200 మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జవనోపాధికి బాటలు వేసింది.




# మా.. పొట్ట కొట్టొద్దు

- ■ మూసివేత దిశగా ఎంసీసీ!
- ■ నాడు ఘనం.. నేడు దయనీయం
- ■ ఏడాదిన్నర కాలంగా ప్లాంట్ బ్రేక్‌డౌన్
- ■ మసకబారుతున్న 60 ఏండ్ల చరిత్ర
- ■ కార్మికులను క్వార్టర్ల నుంచి పంపించే యత్నం
- ■ కార్మికుల క్వార్టర్లు, స్థలాలు రెంట్‌కు..
- ■ భారీగా పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు
- ■ వందల కోట్ల ఆస్తుల అమ్మకం కోసమేనని ఆరోపణలు
- ■ నష్టాల పేరుతో సిమెంట్ కంపెనీ మూసివేత
- ■ వేతన బకాయిలు, బాగోగులు పట్టని యాజమాన్యం
- ■ కోర్టులో కేసు ఉండగానే ఈ వేలం దిశగా యత్నాలు
- ■ వారం రోజులుగా మూకుమ్మడిగా ధర్నా చేస్తున్న కార్మికులు
- ■ ఎంసీసీ కంపెనీ విచ్ఛిన్నానికి కుట్ర




11

## విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట



16

- ■ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద
- ■ స్థానికుల అవసరాలు తీర్చేందుకే ఇసుక రీచ్‌లు
- ■ వ్యవసాయంలో తెలంగాణ నెంబర్ వన్..
- ■ లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ

భారతీయతను ప్రపంచానికి

## చాటిన ధీశాలి



దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా ఆయన జయంతిని గురువారం ఘనంగా జరుపుకొన్నారు.

# కల.. నెరవేరే వేళ

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

సీఎం ఆదిలాబాద్ పర్యాటన ఖరారైంది. ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు విచ్చేయనున్నారు. కొరటా-చనాఖా బ్యారేజ్ నిర్మాణంలో భాగంగా మెజార్టీ పనులు ఇప్పటికే పూర్తయిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పంప్ హౌస్ నుంచి నీటి విడుదల కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించనున్నారు. అదే విధంగా నిర్మల్ జిల్లాను మరింత సస్యశ్యామలం చేసే దిశగా మరో అడుగు పడుతోంది. దాదాపు పదేళ్లపాటు గోదావరినదిపై మామడ మండలం పొన్కల్ వద్ద నిర్మాణం కొనసాగిన సదర్మాట్ బ్యారేజీ ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఈనెల 16న బ్యారేజీని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాకు రానున్నారు.

- ■ 16న ఆదిలాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి
- ■ కొరటా-చనాఖా నుంచి నీటి విడుదల..
- ■ హాజరుకానున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ■ సదర్మాట్ బ్యారేజీని ప్రారంభించనున్న సీఎం
- ■ బహిరంగ సభ ■ ఏర్పాట్లలో అధికారులు నిమజ్ఞం
- ■ సీఎం సభకు జనసమీకరణలో పార్టీ శ్రేణులు



12

## హెల్మెట్ ధారణ.. ప్రాణానికి రక్షణ

02

- ■ హెల్మెట్ ధరించడం ప్రతీ వాహనదారుడి బాధ్యత
- ■ హెల్మెట్ భారం కాదు.. ప్రాణాలను రక్షిస్తుంది
- ■ కుటుంబ భవిష్యత్తు కోసం హెల్మెట్ తప్పనిసరి
- ■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ■ జిల్లా కేంద్రంలో ఎస్పీ నేతృత్వంలో భారీ ర్యాలీ



వాహనదారులంతా తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రోడ్డు భ ద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌అండ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వినాయక్‌చౌక్, దేవిచంద్‌బస్టాండ్, కలెక్టర్ చౌరస్తా మీదుగా సాగింది.

# వాహనదారులూ.. హెల్మెట్ ధరించండి

- హెల్మెట్ ధరించడం ప్రతీ వాహనదారుడి బాధ్యత
- హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుంది
- రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
హెల్మెట్ యొక్క ప్రాధాన్యతన తెలియజేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా బైక్ ర్యాలీలను నిర్వహించి, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అనుకోని సందర్భంలో ప్రమాదం సంభవించినప్పుడు ప్రాణాపాయం లేకుండా హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద కు ఆపద ఏర్పడినప్పుడు, కుటుంబ భవిష్యత్తు అయోమయంలో పడుతుందని తెలిపారు. పోలీసులు హెల్మెట్ ధరించాలని ప్రోత్సహించేది ప్రజల రక్షణ భద్రతలో భాగంగానే అని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై, ట్రాఫిక్ నియమాలపై, హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వినాయక్ చౌక్, దేవి చందు చౌక్, గాంధీ చౌక్,అంబేద్కర్ చౌక్, గర్ల్స్ హై స్కూల్, బస్ స్టాండ్, కలెక్టర్ చౌరస్తాకు చేరుకొని పూర్తయింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి పాల్గొనడం జరిగింది. ఈ సంవత్సరం రోడ్ సేఫ్టీ క్లబ్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందని. జిల్లా వ్యాప్తంగా 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ నూతన ప్రణాళికను అవలంబిస్తూ ప్రమాదాల నివారణకై కృషి చేస్తుందని తెలిపారు. వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయకుండా, మైనర్లు వాహనం నడపకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా యువత ట్రిపుల్ రైడింగ్ లు, రాష్ డ్రైవింగ్, రేసింగ్ లు లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఈ మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర డిజిపి ద్వారా "అరైవ్ అలైవ అనే పేరుతో రోడ్డు భద్రతా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు సునీల్ కుమార్, స్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్ ట్రాఫిక్ ఎస్ఐలు దేవేందర్, మహేందర్, టీజీఎస్పీ సిబ్బంది, స్పెషల్ పార్టీ, ఏఆర్, యువకులు పాల్గొని విజయవంతం చేశారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- ప్రజావాణి కార్యక్రమంలో వినతులు స్వీకరించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అధికారులు

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 83 అర్జీలు అంది నట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.




## ప్రజా ప్రభుత్వంతోనే
# గ్రామాల ప్రగతి

### నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్‌నగర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
గంగాపూర్ అభివృద్ధికి బాటలు.. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలంలోని గంగాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఘనంగా భూమి పూజ చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్ గారు మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కేవలం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు. గ్రామాల్లో పాలన ప్రజలకు చేరువ కావాలంటే సొంత భవనాలు ఉండాలని, అందుకే గంగాపూర్‌లో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి కావాల్సిన కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడటంలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమని, కొత్త భవనం అందుబాటులోకి వస్తే పాలన మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# 'బిజేపీ పార్టీలో చేరలేదు'

**సారంగాపూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గంగాధర్, సత్యనారాయణ ఇద్దరు బీజేపీ పార్టీలో చేరిన వార్త, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తప్పని సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్షలో కాంగ్రెస్ పార్టీ కప్పుకుని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు వ్యక్తం చేశారు. కార్యక్రంలో సర్పంచ్ భూమన్న, నర్సారెడ్డి, నారాయణ రెడ్డి, వీరయ్య, నర్సయ్య, నవీన్, మల్లేష్, రామ్ మోహన్, సాయన్న, జె.నర్సయ్య పాల్గొన్నారు.



# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికంగా ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నహీం పాషా అన్నారు. సోమ వారం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోనే ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు సమయ, ఆర్థిక భారాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# వయోవృద్ధులు ప్రణామ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి





- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- వయోవృద్ధుల సంరక్షణ మనందరి బాధ్యత
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- ప్రణామ్ డే కేర్, బాల భరోసా సెంటర్ ప్రారంభం

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

“ప్రణామ్ సేవలను వయోవృద్ధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ క్వార్టర్స్ లైన్‌లో ఏర్పాటు చేసిన ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం బాల బరోసా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వామి వివేకానంద సూచనల మేరకు ప్రతి యువకుడు తమ తల్లిదండ్రులను, వయోవృద్ధులను అప్యాయంగా చూసుకోవాలని, వారి పట్ల బాధ్యత కలిగి ఉండాలని పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లాలో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవల వృద్ధుల కోసం ఒక ఆశ్రమాన్ని కూడా ప్రారంభించామని తెలిపారు. వయోవృద్ధుల రక్షణ చట్టం ప్రకారం వారి సమస్యల పరిష్కారానికి ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్స్, కలెక్టర్ స్థాయిలో అప్పీలేట్ ట్రిబ్యునల్స్ అందుబాటులో ఉన్నాయని వివరించారు. సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారం, వారికి ఆసరా కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జడ్పీ క్వార్టర్స్ లైన్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో వయోవృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని, ఇక్కడ సమయాన్ని గడుపుతూ తోటి వయోవృద్ధులతో ఆనందంగా గడపడానికి ఇది చక్కటి వేదికగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన వయోవృద్ధులందరూ ఈ కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో వయోవృద్ధుల పాత్ర ఎంతో కీలకమని, వారి అనుభవాలు భావితరాలకు మార్గదర్శకమని అన్నారు. సమాజానికి విశేష సేవలు అందించి, తమ జీవితాన్ని పిల్లల భవిష్యత్తు కోసం అంకితం చేసిన వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వయోవృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి మనోవేదనలను ప్రభుత్వం ప్రత్యక్షంగా గుర్తించి ప్రణామ్ డే కేర్ సెంటర్ వంటి బృహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. వయోవృద్ధులు ప్రశాంతంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతగానో ఉప యోగపడతాయన్నారు.కేంద్రంలో వృద్ధుల సౌకర్యార్థం షెడ్ అవసరమని వయోవృద్ధులు కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి షెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రణామ్ డే కేర్ సెంట ర్‌ను పరిశీలించి, వయోవృద్ధులతో క్రీడల్లో పాల్గొని మమేక మయ్యారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డీఆర్డీఓ రవీందర్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రతినిధులు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవిదాస్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

# యువకులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



- టాస్క్ ద్వారా యువతీ, యువకులు ప్రత్యేక శిక్షణ
- ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

నేటి పోటీ ప్రపంచంలో యువత మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ భవనంలో శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ నూతన శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో టాస్క్ ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగులకు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన టెక్నికల్, నాన్-టెక్నికల్ కోర్సులలో ఇక్కడ ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుందని, అలాగే, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై నిష్ణాతులైన వారిచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. వృత్తి విద్యా కోర్సుల శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, ఎస్బిఐ ఆర్‌ఏం రామచంద్ర రావు, ఎల్డియం ఉత్పల్ కుమార్, టాస్క్ అధికారులు శ్రీకాంత్ సిన్హా, రాఘవేందర్ రెడ్డి, సావీన్ రెడ్డి, బోధన సిబ్బంది, ఇతర అధి కారులు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో పిల్లలు పాల్గొంటే అభ్యర్థులపై కేసులు

### మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే ఎన్నికల సంఘం, బాలల పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడప్రతుల అతికింపు, ఫ్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, ప్రచార సమయంలో ప్ల కార్డుల ప్రదర్శన, సభలలో, సమావేశాలలో బాలబాలికలచే పనులు చేపించినా, బాల కార్మికుల ప్రమేయం కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను అనుసరించి సజావుగా సాగేలా సహకరించాలన్నారు.

## ఏఎస్పీ, సీఐకి సన్మానం

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సాయి కిరణ్ పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన నైలులను సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ కలిసి సన్మానం చేశారు. ఘనంగా సన్మానించారు. నాయకులు వినోద్ సాదిక్ శ్రీనివాస్ ఉన్నారు.






## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**కుభీర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ఎవరి పట్ల వివక్ష చూపకుండా సమాజంలోని పేదవారికి ఉత్తమ సేవలు అందించడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని విశ్రాంత ఉపాధ్యాయులు సూచించారు. కుభీర్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కందూరి సాయినాథ్‌ను సోమవారం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, సమాజంలోని అణగారిన వర్గాల కష్టసుఖాలలో పాల్గొంటూ ప్రభుత్వం అందించే ఫలాలను వారి దరి చేర్చాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, నాగేశ్వర్, రాజు, దత్తాత్రి, మారుతి, గంగాధర్ పాల్గొన్నారు.

# ముగిసిన కేతేశ్వర కంకాలమ్మ జాతర

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని వీర్లగుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ కేతేశ్వర కంకాలమ్మ మహా జాతర ఘనంగా ముగిసింది ఆలయంలో మూడు రోజుల ముందు నుండే పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఆఖరిరోజు అయిన జాతర ముగింపురోజు పెద్దఎత్తున భక్తులు ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై కంకాలమ్మ దేవతను దర్శించుకున్నారు. కోరినవారికి కోర్కెలు తీర్చే తల్లిగా భక్తులందరూ కొలిచే కంకాలమ్మతల్లిని జన్నారం మండల ప్రజలే కాకుండా ఇతర జిల్లాలనుండి కూడా పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు భక్తులందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. పది సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిని పట్టించుకోని నాయకులు ఈసారైనా ఆలయ అభివృద్ధికి సహకరిస్తారని ఎదురుచూసిన ఆలయ కమిటీకి నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కంకాలమ్మ తల్లి దర్శనం కోసం ఆలయానికి వచ్చిన ఆయన ఆలయ ప్రాంగణంఅంతా కలియ తిరుగుతూ సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా మార్చి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ జన్నారం మండల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తోపాటు మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ లక్ష్మీనారాయణ ముజఫర్ అలీ ఖాన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులను ఆలయ కమిటీ సభ్యులు నరసింహారావు, నరసయ్య, మల్లయ్య రాజన్న, కనకయ్య తదితరులు సన్మానించారు.



## ప్రజావాణి దరఖాస్తులకు
# తక్షణ పరిష్కారం చూపాలి

■ ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం చేయాలి ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)
ప్రజల నుండి వచ్చే ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, అదే విధంగా వారు సమర్పించే అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రజా అర్జీలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజలు ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**ముఖ్యమంత్రి పర్యటన, అధికారులకు దిశానిర్దేశం...**
త్వరలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం, నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'అటల్ పెన్షన్ యోజన' అమలులో జిల్లా 107 శాతం నమోదు సాధించినందుకు



గాను, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం, జిల్లా అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల
# పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)
ప్రతీ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన పలు ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి 33 ఫిర్యాదుదారులు ఎస్పీకి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి తగు న్యాయం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కలిసిన ఫిర్యాదుదారులలో కుటుంబ సమస్యలు, భూతగాదాలు, పలు కేసుల పురోగతిపై సమస్యలు, భార్యాభర్తల సమస్యలు ఉన్నాయి. అక్రమార్కుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, కేసులను నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలపై, నేరుగా ఎస్పీకి 8712659973 వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

# నేతకాని కులస్తులు హక్కుల కోసం పోరాటం చేయాలి

జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)
సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో సంఘ సమావేశం నిర్వహించారు. అనంతరం నేతకాని కులసంఘ క్యాలెండర్ 2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ నేతకాని సమాజం చైతన్యవంతం కావాలని విద్యాభివృద్ధిలో అద్భుత ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలని నేటి విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేవలం మనం సంపాదించుకున్న విజ్ఞానం మాత్రమే మనను సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తుందని గుర్తుచేశారు. సభ్య సమాజ అభ్యున్నతికి కృషిచేయాలని మహనీయుల ఆశయ సాధనకు మనమంతా ఐక్యతగా ముందుకు సాగాల్సిన అవశ్యకతను గుర్తుచేశారు. క్యాలెండరును ప్రతిఒక్కరికి అందజేసి 2026 సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ



విజయంతో ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభుదాస్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వినోద్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వాంకిడి, జనవరి 12 (ప్రభాత సమాచారం)
బంబార గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ తెలిపారు. సోమవారం గ్రామంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను ఉప సర్పంచ్ జాడి సంతోష్‌తో కలిసి సందర్శించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్



మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గం ధర్మయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి విక్రయిస్తున్న
# ఇద్దరిపై కేసు నమోదు

వాంకిడి, జనవరి 12 (ప్రభాత సమాచారం)
గంజాయి సాగు చేసి. విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సావాతి గ్రామానికి చెందిన మోహార్లే శంకర్ గంజాయి సాగు చేస్తుండగా.. నార్నూర్ మండలానికి చెందిన షేక్ వరుణ్ కొనుగోలు చేసి విక్రయిస్తున్న వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించి శంకర్ నుంచి 480 గ్రాముల షేక్ వరుణ్ 40 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# అనాథ శవానికి అంత్యక్రియలు

జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలం పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన అనాథ నారపాక శ్రీను అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మధ్యాహ్నం మృతి చెందగా అనాథ కావడంతో ఎవరు అంత్యక్రియలకు ముందుకు రాకపోగా విషయం తెలుసుకున్న పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వార్డ్ మెంబర్ ముదుగు ప్రవీణ్ చనిపోయిన శ్రీను మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించి ఉదారతను చాటుకున్నాడు.





# బీసీ అగ్ర శ్రేణి నాయకులు అమరణ నిరాహార దీక్ష చేపట్టాలి

జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)
బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య మాట్లాడుతూ కే సీ ఆర్ ఆమరణ నిరాహారదీక్ష తొమ్మిది రోజులు చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించారు. మన తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కులాల ఉద్యమ అగ్ర నాయకులు కూడా ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టి బీసీ రిజర్వేషన్లు సాధించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమస్యలపై గత 50 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు బిసి రిజర్వేషన్లు సాధించడానికి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అటు కేంద్ర ప్రభుత్వాన్ని ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని గడగడ లాడించి బిసి రిజర్వేషన్లు సాధించడానికి ప్రయత్నించాలని కోరారు. బీసీ ఉద్యమం ఇంత తీవ్రంగా జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏదో కొంత ప్రయత్నం చేస్తున్నట్లుగా గత రెండు సంవత్సరాలుగా బీసీ కులాల వారిని నాన్చివేత ధోరణి అవలంబించి చివరికి గ్రామపంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్లు కనీసం 23% కూడా లేకుండా కేవలం 17 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించినారు అంటే బీసీ ఉద్యమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడలతో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. బీసీ సమాజాన్ని ఎదగకుండా రాజకీయంగా అవకాశాలు దక్కకుండా చూడాలని కాంగ్రెస్ అధిష్టానం అణచివేత ధోరణి అవలంబిస్తున్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని ప్రకటించినా జాతీయ నాయకత్వం ఆ హామీని తుంగలో తొక్కి చివరికి కనీసం రిజర్వేషన్లు అమలు చేయకుండా అణచివేసినారంటే వాళ్ళ ధోరణి ఎంత నిర్బంధంగా కొనసాగిస్తున్నారో చూడవచ్చు ఇప్పుడు మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు అశోక్ సంఘం పట్టణ అధ్యక్షుడు కుంట మహేష్ వడ్డెర సంఘం నాయకుడు కుంట సాలయ్య విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద







**చెన్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరు వేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఎ.డి. జగన్మోహన్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆన్ లైన్‌లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు, రవాణా వ్యవస్థను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వినియోగదారులకు సకాలంలో ఇసుకను తక్కువ ధరకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆన్ లైన్ మన ఇసుక వాహనం బుకింగ్ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుండి మందమర్రి, క్యాతనపల్లి, ఇందారం ఇసుక రీచ్ నుండి జైపూర్, భీమారం, కొల్లూర్ ఇసుక రీచ్ నుండి కోటపల్లి, చెన్నూర్, వేమనపల్లి ప్రాంతాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ట్రాక్టర్లు రైతు పొలాల నుండి వెళ్ళినట్లయితే సంబంధిత రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం ద్వారా సరఫరా చేయడంతో స్థానిక ట్రాక్టర్ నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటిసారి జరిమానా, 2వ సారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీ క్రింద రైతులకు అందజేశారు. మండలంలోని కన్నెపల్లి, లంబాడిపల్లి ఐ.కె.పి. సెంటర్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీకిలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్

**భీమిని, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో క్రమ శిక్షణ పెరుగుతుందని, శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందనే సదుద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ ను సోమవారం నిర్వహించామని భీమిని గ్రామ సర్పంచ్ బండి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. భీమిని, బిట్టూర్ పల్లి గ్రామ పంచాయతీల నుంచి 12 జట్లు పోటీ చేయగా ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా, భీమిని గ్రామ సర్పంచ్ బండి శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ లోహిత్ గుప్తా హాజరై పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన జట్లకుకు అందజేశారు.

## ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఫిర్యాదులను ఫిర్యాదులను జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఫిర్యాదు ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని అది పరిష్కారం అయ్యేవరకు పోలీస్ శాఖ పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.



# మాతా జీజాబాయికి ఘన నివాళి

**వాంకిడి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
ఛత్రపతి శివాజీ మహరాజ్ తల్లి మాతా జీజాబాయి జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ యువజన సంఘం, బీఎస్ఐ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పశ్చిమ కనుమలలో గొప్ప పేరు పొందిన రాయ్‌ఘడ్ కోటను జయించి ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు పట్టాభిషేకం చేయించడానికి ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో హూమన్‌రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మధుబావల్‌కార్, బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు మహెూల్‌కార్ అశోక్, అంబేద్కర్ సంఘం మండల నాయకలు ఉప్రె జైరాం, దుర్గం దుర్గాజీ, దుర్గం సందీప్, విలాస్, రాజేంద్రప్రసాద్, దుర్గం ప్రశాంత్, దుర్గం శ్యాంరావు, విఠల్, రోషన్, రాజేశ్వర్, రమాబాయి మహిళ మండలి ఉపాసకులు పాల్గొన్నారు. ఛత్రపతి మహరాజ్ తల్లి రాజమాత జీజాబాయి జయంతిని పట్టణంలోని ఆరె సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకుల జయరాం, దాదారాం, సర్పంచ్ రవీందర్, బిక్కాజీ, గోపాల్, తిరుపతి, అన్నారావ్, మారుతి, రమేష్, దిలీప్, ప్రశాంత, శంకర్, సంతోష్‌కుమార, శ్యాంరావు, రాజు, రాజన్న, బిజ్జు, చిత్రు, కమలాకర్, పాల్గొన్నారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీజాబాయి చిత్రపటానికి పుష్పాలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుల మోహన్, శ్యాంరావు, కిశోర్, దివాకర్, సర్పంచ్ యోగుదాస్, రాజు, ఉప సర్పంచ్ వసంత్‌రావు పాల్గొన్నారు.



# జన్నారంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలోని రోగులకు పండ్లను బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ ఫర్ సి యు లా, మోహన్ రెడ్డి సుభాష్ రెడ్డి, నందు నాయక్, మత్స్య శంకరయ్య రజాక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, షాకీర్ సాహెల్ ఐలవేణి శ్రీనివాస్, హనుమంతరావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్, ఇసాక్,



గంగన్న రాజన్న తిరుపతి, మోసిన్ మౌలానా, సుధాకర్ నాయక్ గాజుల సత్తన్న సర్పంచ్ సక్రు నాయక్మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్. ఎన్ ఎస్‌యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని గూడాలో ముగ్గుల పోటీలు

**జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
దేవుని గూడా గ్రామంలో రైతు వేదిక వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ రామ టైంకి రాజేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌ను బహుమతి ప్రధానం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడమే తమ లక్ష్మన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విశ్వ శ్రీ ఏఈఓ అక్రమఖాన్, ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

■ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మున్సిపల్ ■ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి ■ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సిఎస్ రామకృష్ణారావు హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. జిల్లాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అంతకుముందు సిఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులలో పాల్గొనబోయే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తగినంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. తగినంత సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిద్దంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫోటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్‌కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోదాలవారీగా ఎన్నికల సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, తదితర శాఖలన్ని సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ పాఠశాల

# నిర్మాణానికి స్థలం గుర్తింపు

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి 35 ఎకరాల స్థలాన్ని వాంకిడి మండలంలో గుర్తించామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి మంత్రి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార, సుల్తానియా, టీజీఈడబ్ల్యు ఐడీసీ ఎండీ గణపతిరెడ్డిలతో కలిసి. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల నుంచి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి 35 ఎకరాల స్థలాన్ని వాంకిడి మండలంలో గుర్తించామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో టీజీఈడబ్ల్యు ఐడీసీఈఈ రవీందర్, డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా భూ కొలతల అధికారి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



# యువత వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలి

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి జిల్లా ప్రజలకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని వివేకానంద చౌక్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, మల్లికార్జున్ రెడ్డి, ముత్యం రెడ్డి, అచ్యుత్ రావ్, పట్టణ అధ్యక్షులు కార్తీక్, సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, ఏడిపెల్లి నరేందర్, పట్టణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి సోమవారం అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సంఘం బస్తీకి చెందిన సాహన్ మహ్మద్ తనకు చేయూత పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించాడు. జైనూరు మండలం పార గ్రామానికి చెందిన అత్రం నిర్మల తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించింది. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన రైతులు వట్టివాగు కాలువను కొంతమంది అక్రమంగా అక్రమించుకుంటున్నారని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం నవేగాం సర్పంచ్ సుజాత తమ గ్రామానికి రహదారి మంజూరు చేసి రహదారి సౌకర్యం కల్పించాలని అర్జీ సమర్పించాడు. నజ్రూల్‌నగర్‌కు చెందిన చంద్రకాంత్ మేస్త్రీ తనకు జారీ చేసిన పట్టాదార్ పాస్‌పుస్తకంలో విస్తీర్ణం సవరణ చేయాలని దరఖాస్తు అందజేశాడు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వస్తున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గూడెం ఎత్తిపోతలతో సాగునీరు అందించాలి

**దండేపల్లి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఎత్తిపోతల పథకం నుంచి ఆయకట్టు రెండో పంటకు సాగునీరు తక్షణమే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన గూడెం లిఫ్ట్‌ను సోమ వారం పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడు తూ గూడెం ఎత్తిపోతల పథకం దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండ లాలకు ఒక జీవనాధారమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉండడం వల్లనే 2015లో గూడెం వద్ద మూడు టీఎంసీల గూడెం లిఫ్ట్ మంజూరు చేశామన్నారు. ఒకవైపు రైతులు యాసంగి పంటల సాగు కోసం ఇప్పటికే వరినారు వేసి సాగుకు సిద్ధమవుతున్న ఇప్పటి వరకు సాగునీరు విడుదలపై అధికా రులు ప్రకటనలు చేయడం లేదన్నారు. గూడెం ఎత్తిపోతల పథకం నుంచి ఆయకట్టు పంటలకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపాలిటి మాజీ చైర్‌పర్సన్ నల్మాస్ కాంతయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, దం డేపల్లి. లక్షెట్టిపేట మండలాల పార్టీ అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, చిన్నయ్య, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## 16 నుంచి రైల్వే ఓవర్

# బ్రిడ్జి పనులు ప్రారంభం

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ఈనెల 16 నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించనున్నట్లు ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు సోమవారం తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్మాణ కార్మికులు అందుబాటులో లేకపోవడంతో నేటినుంచి జరగనున్న పనులను తాత్కాలికంగా వాయిదా వేయటం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# దొంగతనాల నివారణకు పెట్రోలింగ్

**జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో రాత్రివేళలో దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రజలు స్వస్థలాలకు వెళ్తున్నారన్నారు. అయితే ప్రజలు ఇళ్లల్లో బంగారం, వెండి, నగదును ఉంచవద్దని కోరారు. వీలైతే ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు అమర్చాలన్నారు. అదే విధంగా ఎవరైనా పండగకు ఊర్లకు వెళితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.





# యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

- భారతీయతను ప్రపంచానికి చాటిన ధీశాలి
- ఆయన ఆశయాలను యువత నెరవేర్చాలి
- యువత స్వామివివేకానంద స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలి
- కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- కలెక్టరేట్‌లో నివాళులర్పించిన అధికారులు..

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్క రించుకొని సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా యువజన క్రీడ సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ వేడుకల్లో పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువశక్తికి స్ఫూర్తిదాయకుడు వివేకానంద అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక విశిష్ఠతను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు వివేకానంద అని కొనియాడారు. తన ఉపన్యాసలతో జగతిని జాగృతం చేసిన మహామేధావి అని తెలిపారు. యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి దేశభక్తి సేవభావాన్ని విస్తరించాలని దేశ అబివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా యువజన క్రీడ సేవల శాఖ అదికారి ఆశ్వక్ ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ నాయకులు విశాల్, గణస్త్రష్, పెంటయ్య, వెంకన్న, దీపక్, వినోద్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, ఇస్తారి, వెంకటేశ్వర్, విలాస్, శ్రీనివాస్, బి.శ్రీనివాస్, శ్రీధర్, రమేష, ప్రవీణ్, ఆశీష్, ప్రశాంత్, నితిన్, వేణుగోపాల్ పాల్గొన్నారు. పట్టణంలో బ్రాహ్మణ సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా వివేకానందుడి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ప్రతాప్, శ్రీనివాసరావు, రామకృష్ణ, అభయకుమార్, శివచరణ్, ఉదయ్ కుమార్, ఉదయ్‌బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీధర్, శ్రీనివాస్, వేణుగోపాల్, విలాస్, ఆశిష్, ప్రశాంత్, వెంకన్న, ప్రవీణ్, నితీష్ తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండలంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సమీపంలోని క్రీడామైదానంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోట్నక విజయ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన బోధనలు ఎప్పుడు యువతకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్, బిజెపి, బీజేవైఎం మండల నాయకులు దుర్గం ప్రశాంత్, నరేష్, రామగిరి విశాల్, వికాస్, నరేందర్, అక్షయ్‌కుమార్, శ్రీకాంత్, తిరుపతి, చింటూ, గణేశ్ పాల్గొన్నారు. దహెగాం మండల కేంద్రంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన జర్నలిస్టులు



- వార్తలు రాస్తే చంపేస్తామని బెదిరిస్తారా?
- రోడ్డెక్కిన జర్నలిస్టులు
- బెల్లంపల్లిలో ఉద్రిక్తత
- కాంగ్రెస్ నాయకుడు రామచందర్‌పై ఆగ్రహం

**బెల్లంపల్లి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తీరును నిరసిస్తూ ఆయన క్యాంపు కార్యాలయం ఎదుట జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. క్యాంపు కార్యాలయం ముట్టడించే క్రమంలో స్వల్ప ఉద్రిక్తతనెలకొంది. ఇటీవల బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌పై ఓ టీవీ ఛానల్‌లో వచ్చిన కథనం.. దానిపై కాంగ్రెస్ మాజీ జెడ్పీటీసీ కారుకూరి రామచందర్ విలేకరిని రమేష్‌ను తీవ్రంగా దూషించిన సంఘటనకు నిరసనగా జర్నలిస్టులు రామచందర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ క్యాంపు కార్యాలయంలో ముందు ఆందోళన చేశారు. క్యాంపు ఆఫీసుకు చేరుకుని జర్నలిస్టులు ఆందోళనకు పూనుకున్నారు. అప్పటికే క్యాంపు కార్యాలయం వద్ద ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు. పెద్దఎత్తున జర్నలిస్టులు రామచందర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సీఐ శ్రీనివాసరావు ,కొందరు కాంగ్రెస్ లీడర్లు మినిమంద రమేష్, మల్లయ్య, నాతరి స్వామి వచ్చి ముఖ్యులు ఐదుగురు జర్నలిస్టులను ఎమ్మెల్యే సార్ లోనికి రమ్మంటున్నారనీ చెప్పారు. అందుకు జర్నలిస్టులు ఒప్పుకోలేదు. పైగా తమ దగ్గరకే ఎమ్మెల్యే రావాలని పట్టుబట్టారు. దీంతో దిగివచ్చిన ఎమ్మెల్యే జర్నలిస్టుల వద్దకు వచ్చిన ఆయనా విషయం తెలుసుకోకుండా ఏకంగా వాదనలకు దిగారు. పైగా జర్నలిస్టులను బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేసిన వివాదానికి మరింత ఆజ్యం పోశారు. జర్నలిస్టులకి ప్రజాస్వామం కోసం పాఠాలు చూపడం, మీకుస్వేచ్ఛా ఉన్నట్టే మాకు కూడా స్వేచ్ఛ ఉంటుందని పరోక్షంగా తమ కార్యకర్త రామచందర్‌కు మద్దతుగా మాట్లాడినా తీరు అక్కడ ఉన్న వారిని విస్మయాన్ని కలిగించింది. జర్నలిస్టులు శాంతియుతంగా వచ్చి తమ సమస్యను చెప్పుకోవడానికి వస్తే ఇలా వారి పై విరుచుకపడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా జర్నలిస్టులతో వాద ప్రతివాదనలకు దిగడం బాధ్యతయుతమైన స్థానంలో ఎమ్మెల్యేగా ఆయన తీరు విమర్శలకు దారి తీసింది. తమకు వ్యతిరేకంగా వార్త కథనాలు రాస్తే ఇలానే ఉంటుందని అక్కసును రిపోర్టర్ల పై వెల్లదీశారు. రిపోర్టర్లతో పిడివాదానికి ఎమ్మెల్యే దిగడంతో కొద్దిసేపు అక్కడ గందరగోళం నెలకొంది. చివరకు ఐదుగురు జర్నలిస్టును మాట్లాడుకుందామని క్యాంపస్ కు ఆహ్వానించారు. అయిష్టంగానే జర్నలిస్టుల వినతి పత్రాన్ని స్వీకరించారు. జర్నలిస్టు రమేష్‌పై రామచందర్ వ్యాఖ్యలపై విచారణ చేసి ఆలోచిస్తాన్నారు. దీంతో క్యాంప్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు ఆందోళనను విరమించి ఎమ్మెల్యేతో కలిసి పలువురు జర్నలిస్టులు లోనికి వెళ్లారు. అక్కడ కూడా ఎమ్మెల్యే గడ్డం వినోద్ బయట మాట్లాడిన తీరునే పునరావృతం చేశారు. మరింత రెట్టింపు చేశారు. అసలు విషయాన్ని ప్రధాన చర్చకు రాకుండా జర్నలిస్టులతో వాదనలు చేశారు. అసలు విషయాన్ని పక్కదారి పట్టించడం కోసం వితండవాదానికి దిగారని జర్నలిస్టులు ఆరోపించారు. తాము ఏం చేస్తే మీకేందని ఆయన మాట్లాడిన తీరు ప్రజాప్రతినిధిగా కనిపించలేదని జర్నలిస్టులు వాపోయారు. రిపోర్టర్ పట్ల అనుచితమైన తీవ్ర వ్యాఖ్యలు చేసిన రామచందర్‌ను కాపాడుకునేందుకే ఆయనా ఈ రకంగా అరాచకమైన చర్చపెట్టిన అసలు విషయాన్ని మరుగునపరిచారని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య నాలుగో స్తంభం అయిన మీడియా పట్ల ఎమ్మెల్యే గడ్డం వినోద్ కనీస గౌరవాన్ని కనబరచుక పోవడం విడ్డూరంగా ఉందని జర్నలిస్టులు వాపోతున్నారు. ప్రజాజీవితంలో ఉన్న లీడర్లు ఇలా జర్నలిస్టులపై శివాలెత్తితే ఎలా అన్న చర్చ ప్రజల్లో జోరుగా జగుతున్నది. ఎమ్మెల్యే వినోద్ వ్యవహారం మారని ఆయన పనితీరును మరోసారి జర్నలిస్టుల విషయంలో బయటపడింది.. కార్యక్రమంలో నియోజక వర్గంలోని బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, బీమినీ నెన్నెల, కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లోని జరలిస్టులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది

### వివేకానంద జయంతి వేడుకల్లో ఎంపీ నగేష్

**ఉట్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని రక్షించుకోవచ్చునని, అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. సోమవారం ఉట్నూరు మండలం హస్నాపూర్‌లో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని గ్రామ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వర్షా తాయి, స్వామి, వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మేకల లోడు లారీ బోల్తా

### యజమాని మృతి, 65 మేకలు దుర్మరణం

**నేరడిగొండ, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
నేరడిగొండ మండలంలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారుజామున మేకల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఉత్తర ప్రదేశ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న ఈ లారీలో సుమారు 300 మేకలు ఉన్నాయి. ఈ దుర్ఘటనలో 65 మేకలు మృతి చెందగా, లారీ యజమాని అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# నేటి నుంచి సదల్పూర్ జంగి జాతర ప్రారంభం



**బేల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
అదో ప్రాచీన ఆలయం.. అయినా ఆదరణకు మాత్రం నోచుకోని వైనం... వందల ఏళ్ల చరిత్ర గల శ్రీ బైరం దేవ్ మహాదేవ్ ఆలయం భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తోంది. ఆదివాసీల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్న ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అటవీ ప్రాంతంలో హాల్లదకరమైన పచ్చని చెట్లు మధ్య శ్రీ బైరాం దేవ్ మహాదేవ్‌లు కొలువైన ఆలయం అడవిలో ఉండటంతో జంగల్‌లో జాతరగా పేరు గాంచింది. బేల మండలంలోని సదల్పూర్ గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలోనీ శ్రీ బైరందేవ్ మహాదేవ్ ఆలయంలో ప్రతి ఏటా పుష్య మాసంలో జంగి జాతర వారం పాటు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. మంగళవారం నుంచి జంగి జాతర ప్రారంభం కానుంది. జాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు జాతర కొనసాగనుంది. కోరంగే వంశీయులు నవమి రోజున ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి జారతను ప్రారంభిస్తారు. అమావాస్య రోజు దహిహండి కాలతో జాతర ముగుస్తోంది. జాతర సందర్భంగా 16వ తేదీన ఆదివాసీల సమస్యలపై దర్బార్ సభ నిర్వహించనున్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన శ్రీ బైరాం దేవ్, మహాదేవ్ ఆలయా లు శాతవాహనుల కాలంలో నల్లరాతితో నిర్మించారు. అందమైన శిల్పా సంపద ఆల య సొంతం. మనసులో ఏదైనా కోరుకొని బైరాం దేవ్ ఆలయంలోని లింగాన్ని ఎత్తితే జరిగే పని అయితే లింగం తేలికగా లేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో నుండి ప్రజలు సైతం ఈ ఆల యాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఆల యం చుట్టూ పచ్చని చెట్లుతో వాతావరణం భక్తులను మాయమరిపింప జేస్తాయి.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

# విద్యా సంస్థల నిర్మాణం వేగవంతం చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క - మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**



**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలో ముందువరుసలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. జిల్లాల వారీగా స్థల సేకరణ, నిర్మాణ పనులు, తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణ పనులపై తరచూ సమీక్షలు చేపట్టి, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇవ్వాలని, తగినంత సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదో పరిశీలించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫోటో ఎలక్టోరల్ జాబితాలు, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లు సీఎస్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఆదిలాబాదు, బోథ్ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి భూ సేకరణ సమస్యలు లేవని, ఇప్పటికే సంబంధిత శాఖలకు భూములు అప్పగించామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. టీజీడబ్ల్యూఈఐడీసీ ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబంధించిన అగ్రిమెంట్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతి వారం ఆన్‌లైన్ మానిటరింగ్, ప్రతి నెల క్షేత్ర స్థాయి పరిశీలన చేపడతామని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు బాధితులకు భరోసా కల్పించారు. సారంగాపూర్ మండలంలోని తాంద్ర గ్రామంలో కొందరు చెరువు భూములను ఆక్రమించుకున్నారని వారిపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఖానాపూర్‌లో చచ్చిపోయిన మహిళకు అధికారులు పాస్‌బుక్ జారీ చేశారని ఆధారాలతో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ జడ్పి సీఈఓ శంకర్ అధికారులు ఉన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీహరిరావు**

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం నియోజక వర్గంలోని 78 మంది లబ్ధిదారులకు రూ. 33.79 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసు కోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అబ్దుల్ హాజీ, సోమ భీమ్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్‌రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.



## భీమయ్యక్ దేవస్థానం సట్టి జాతరలో సుగుణక్క

**ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు పిలుపు**



**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, సోమవారం కెరమెరి మండలం జోడేఘాట్ పంచాయతీ చిన్న పాట్నాపూర్ గ్రామంలోని భీమయ్యక్ దేవస్థానంలో జరిగిన సట్టి జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. ఆదివాసీ సంప్రదాయాలతో స్వాగతం అందుకున్న సుగుణక్క, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, క్రీడా పోటీలను ప్రారంభించారు. మహిళలతో కలిసి సాంప్రదాయ నృత్యాలలో పాల్గొని, గ్రామస్తులతో సమావేశమై దేవస్థానం అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ఆలయం, గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలను ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, పంచభూతాలతో సమన్వయంగా జీవిస్తూ సమాజం కలిసి కట్టుగా ఉండాలని, అప్పుడే హక్కులను సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇన్ ఫంక్షన్ హాల్లో జెడ్పీఎస్ఎస్ రత్నాపూర్ కాశీడ్లీ 2012-13 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరే గత స్మృతులను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి గురువులను పూలమాల శాలువా మేమంటలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తుంచుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరువలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## యువత వివేకానందాను ఆదర్శంగా తీసుకోవాలి

**ఇంద్రవెల్లి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

హైందవ ధర్మ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ అరెల్లి రాజలింగం అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో స్వామి నందా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని, వారు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అర్క ఖమ్ము, దీపక్ సింగ్ శేఖావత్, కనక తుకారాం, చంపతరావు, కోవ లాల్ షావ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.



# నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణ

**ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి - కొమురంభీం ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్**




**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

నిఘా నేత్రాలతో నేరాల నియంత్రణతో పాటు గ్రామాల్లో భద్రతను పటిష్టం మవుతోందని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. పోలీస్ మీకోసం కార్యక్రమం భాగంగా సోమవారం అనర్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కెరమెరి పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్పీ చిత్తరంజన్. సీఐ సత్యనారాయణ. ఎస్ఐ మధుకర్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు గ్రామాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని. నేరాలను నివారించడంలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయని చెప్పారు. ప్రజల సహకారంతో గ్రామాలను నేరరహితంగా మార్చు వచ్చుని. వ్యాపారస్తులు. గ్రామస్తులు వారి వారి గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని..వినియోగించుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని కోరారు. అనంతరం 50 మందికి హెల్మెట్‌లతో పాటు వాలీబాల్ కిట్లనూ ఎస్పీ పంపిణీ చేశారు.

# 'స్పిరిట్'లో ప్రభాస్ విశ్వరూపం



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్ లో భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్' సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఈ సినిమాలో త్రుప్తి దిమ్రిని హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే, విడుదలైన ఈ సినిమా పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ బజ్‌ని సృష్టించింది. కాగా తాజాగా ఈ సినిమాలో ప్రభాస్ పై ఓ వైల్డ్ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందని.. ఈ ఫ్లాష్ బ్యాక్ లో ప్రభాస్ పాత్ర పూర్తిగా నెగిటివ్ షేడ్స్ తో సాగుతుందని తెలుస్తోంది.ప్రభాస్ లుక్ కూడా పక్కా వైల్డ్ అండ్ మాస్ అవతార్ లో లో ఉంటుందట. పైగా ఈ ఫ్లాష్ బ్యాక్ అంతా భారీ యాక్షన్ తో సాగుతుందని.. అలాగే వైల్డ్ విజువల్ వండర్ గా కూడా ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికి ఈ యాక్షన్ ఫ్లాష్ బ్యాక్ సినిమా మొత్తంలోనే మెయిన్ హైలైట్ గా ఉంటుందట. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ తో సందీప్ రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుంది.





# రాజమౌళి తర్వాత ఆ రికార్డు అనిల్‌దే..

ఇప్పుడున్న సినిమా ఇండస్ట్రీలో ఒక సినిమా హిట్ కొట్టడమే కష్టం. అలాంటిది కెరీర్ మొదలు పెట్టినప్పటి నుంచి ఒక్క ఫ్లాప్ కూడా లేకుండా వరుసగా విజయాలు అందుకుంటున్నారు కుర్ర డైరెక్టర్ అనిల్ రావిపూడి. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళికి తర్వాత ఈ రికార్డు మన అనిల్ రావిపూడికే సొంతమని చెప్పొచ్చు. ఫ్లాప్ లేని పర్ఫెక్ట్ డైరెక్టర్ గా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నారు. పటాస్ మొదలుకొని ఈరోజు రిలీజైన మెగాస్టార్ 'మన శంకర వరప్రసాద్ గారు' వరకు తన సక్సెస్ స్ట్రీక్‌ను కొనసాగించారు. మెగాస్టార్ చిరంజీవిని వింటేజ్ కామెడీ రోల్‌లో చూపిస్తూ, ఆయన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా అనిల్ రాసిన సీన్లు థియేటర్లను నవ్వుల పువ్వులు పూయిస్తున్నాయి. ఈ సినిమా 2026 మొదటి బ్లాక్ బస్టర్‌గా నిలవడమే కాకుండా, అనిల్ రావిపూడికి వరుసగా 9వ విజయాన్ని అందించింది. బాలకృష్ణతో 'భగవంత్ కేసరి', చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్'.. ఇలా పెద్ద హీరోల ఇమేజ్‌ను దెబ్బతీయకుండానే తన మార్క్ కామెడీని జోడించడం అనిల్ కు మాత్రమే సాధ్యమని ప్రేక్షకుల అభిప్రాయం. సినిమా కథ ఏదైనా, అందులో కామెడీని ఆర్గానిక్‌గా పండించడం ఆయన ప్రత్యేకత. అంతేకాదు ఫ్యామిలీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్స్ గా మారిపోయారు. టాలీవుడ్‌లో రాజమౌళి తర్వాత 100% సక్సెస్ రేట్ ఉన్న ఏకైక దర్శకుడు అనిల్ రావిపూడి అనిపించుకున్నారు.

# శ్రీలీల బాలీవుడ్‌పైనే ఆశలన్నీ!



శివ కార్తికేయన్ పరాశక్తి సినిమాతో టమిళ్ ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఈ సినిమాతో ఆమె అక్కడ గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందని అనుకున్నారు. సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కిన పరాశక్తి ఒక సీరియస్ కథతో వచ్చింది. ఐతే సినిమాపై ఎన్ని అంచనాలైతే ఉన్నాయో వాటిని అందుకోవడంలో ఫెయిల్ అయ్యింది. పరాశక్తి సినిమా రిజల్ట్ శ్రీలీలని కూడా డిజప్పాయింట్ చేస్తుంది. ఆమె ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది.శ్రీలీల సినిమాలో ఉంది అంటే డాన్స్ లు అదిరిపోతాయి. ఇదే ఆడియన్స్ రిజిస్టర్ చేసుకున్నారు. ఐతే ఆమె నటనా ప్రతిభ మాత్రం గుర్తించట్లేదు. అఫ్కోర్స్ భగవంత్ కేసరి తప్ప శ్రీలీల అంత బలమైన రోల్స్ చేసింది లేదు. ఐతే పరాశక్తి సినిమా విషయంలో శ్రీలీల చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సూరరై పోట్రు లాంటి సినిమా తీసిన సుధా కొంగర డైరెక్షన్ లో సినిమా కాబట్టి కచ్చితంగా సినిమా వర్క్ అవుట్ అవుతుందని అనుకోగా అది కాస్త రివర్స్ అయ్యింది.ముఖ్యంగా ఈ రిజల్ట్ ఎఫెక్ట్ శ్రీలీల మీద బాగా పడుతుంది. ఆల్రెడీ తెలుగులో వరుస ఫ్లాపులతో శ్రీలీల కెరీర్ లో వెనకపడింది. ఆమె ఏం చేసినా సరే వర్క్ అవుట్ అవ్వట్లేదు. లాస్ట్ ఇయర్ రవితేజతో చేసిన మాస్ జాతర సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. శ్రీలీల కూడా ఇక నుంచి తన పంథా మార్చాలని చూస్తుంది.ఆమెతో లవ్ స్టోరీస్ తీస్తే బాగానే వర్క్ అవుట్ అవుతాయి కానీ ఆమెను కమర్షియల్ సినిమాలకే పరిమితం చేస్తున్నారు. ఐతే తెలుగు, తమిళ్ లో శ్రీలీల కెరీర్ ఇలా ఉండగా బాలీవుడ్ లో శ్రీలీల చేస్తున్న సినిమాపై మాత్రం హ్యూజ్ బజ్ ఉంది. అనురాగ్ బసు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో బాలీవుడ్ ఆడియన్స్ అంతా కూడా సూపర్ ఎగ్జైట్ అవుతున్నారు. కార్తీక్ ఆర్యన్, శ్రీలీల జోడీ అదిరిపోతుందనీ అంటున్నారు. ఇప్పటికే ఆ సినిమా నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. శ్రీలీలకు బాలీవుడ్ లో కెరీర్ బాగుండాలంటే ఈ సినిమా కచ్చితంగా హిట్ కొట్టాల్సిందే. ఐతే సౌత్ లో కెరీర్ ఎలాగు అంత సాటిస్ఫైడ్ గా లేదు కాబట్టి శ్రీలీల హిందీలోనే పట్టు సాధించాలని చూస్తుంది. మరి అమ్మడికి ఈ సినిమా ఎంతవరకు బూస్టింగ్ ఇస్తుంది అన్నది చూడాలి.ఓ పక్క సౌత్ హీరోయిన్స్ మధ్య పోటీ రసవత్తరంగా ఉంది. శ్రీలీల కెరీర్ లో ఒక స్ట్రాంగ్ బూస్టప్ ఇచ్చే సినిమా పడాలి. పరాశక్తి తర్వాత ఆమె తెలుగు, తమిళ్ లో ఎలాంటి ఆఫర్స్ అందుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికి మాత్రం ఆమె హిందీ సినిమా మీదే తన ఫోకస్ అంతా పెడుతుంది.

# 'టాక్సిక్' టీజర్ సునామీ



రాకింగ్ స్టార్ యశ్ నటిస్తున్న 'టాక్సిక్' టీజర్ వెబ్ లో సునామీ సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. నిమిషాల్లోనే మిలియన్లలో ఈ టీజర్ ని వీక్షించి ఫిదా అయిపోయారు. భారతీయ సినీపరిశ్రమలో నెవ్వర్ బిఫోర్ అనే రేంజు టీజర్ ఇదన్న చర్చ సాగుతోంది. ఒకే ఒక్క టీజర్ తో దర్శకురాలు గీతూ మోహన్ తన రేంజ్ ఏమిటో ప్రపంచానికి ఆవిష్కరించారని ప్రశంసలు కురుస్తున్నాయి. టీజర్ విడుదలైనప్పటి నుండి చిత్ర కథానాయకుడు యష్ గురించి ఒక సెక్షన్ విపరీతమైన గుసగుసలను తెరపైకి తెచ్చింది. యశ్ వ్యక్తిగత కుటుంబ విలువలకు భిన్నంగా ఆ టీజర్‌లో కనిపించాడని, ఆ వీడియోలో చూపించిన 'టాక్సిక్' అంశాలకు దూరంగా ఉండే కుర్రాడు! అంటూ వైరుధ్యంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.నిజ జీవితంలో యశ్ ఒక పక్కా ఫ్యామిలీ మ్యాన్ . తన భార్య రాధికా పండిట్, పిల్లలతో ఆయన గడిపే సమయం గొప్పది. అతడు ఫ్యామిలీతో పండగలు జరుపుకునే విధానం అందరికీ నచ్చుతుంది. అయితే టీజర్‌లో యశ్ నోట్లో సిగరెట్ పెట్టుకుని, చేతిలో గన్‌తో చాలా వయొలెంట్‌గా కనిపించారు. ఈ టైటిల్, దాంతో పాటే ఆ విజువల్స్ చూసి కొందరు నెటిజన్లు కుటుంబ విలువలను గౌరవించే యశ్, ఇలాంటి హింసాత్మక టైటిల్‌తో సినిమా చేయడం ఏంటి? అని ప్రశ్నిస్తున్నారు.అయితే ఈ ప్రశ్నకు దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఇప్పటికే వివరణ ఇచ్చారు. ఇది కేవలం ఒక యాక్షన్ సినిమా మాత్రమే కాదు. దీనికి ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్' అనే ట్యాగ్‌లైన్ ఉంది. అంటే ఇందులో ఒక బలమైన ఎమోషన్, సామాజిక సందేశం ఉంటుందని అన్నారు. యశ్ తన ఫ్యామిలీ ఇమేజ్‌ను దెబ్బతీయని విధంగానే ఈ కథను ఎంచుకున్నారని, కేవలం టీజర్‌లోని వయొలెన్స్‌ను చూసి సినిమాను జడ్జ్ చేయవద్దని చిత్ర యూనిట్ కోరుతోంది.నిజానికి సినిమా పేరు 'టాక్సిక్' అయినా, కథాంశంలో మాత్రం మానవీయ సంబంధాల గురించిన విజువల్స్ రక్తి కట్టిస్తాయని, యశ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నారట. కేజీఎఫ్ లో తల్లి సెంటిమెంట్‌ను ఎలాగైతే పండించారో, ఇందులో కూడా అంతకు మించిన ఎమోషన్ ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# యూరప్‌కు 'పెద్ది' టీమ్..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. జనవరి ఎండింగ్ లో బుచ్చిబాబు, యూరప్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తున్నాడట. యూరప్ లో చరణ్ పై సాంగ్ ను షూట్ చేయనున్నారని తెలుస్తోంది. అన్నట్టు సాంగ్ తో పాటు ఓ యాక్షన్ సీన్‌ను కూడా షూట్ చేస్తారట.కాగా ఈ సినిమా క్లైమాక్స్ ఓ భారీ ప్రమాదం కారణంగా హీరో పాత్రకి కాళ్ళు పోతాయని.. అయినప్పటికీ రన్నింగ్ లో హీరో ఛాంపియన్ అవుతాడని.. సినిమా చాలా ఎమోషనల్ గా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందట. బుచ్చిబాబు రాసిన ఈ సినిమా స్క్రిప్ట్ చాలా భిన్నమైందట. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మరి పెద్ది సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రెహమాన్ ఈ చిత్రానికి స్వరాలు అందిస్తున్నారు.

# సంక్రాంతి వంటలు.. స్వీటు కొంచెం.. హాటు







## పల్లెల్లో మొదలైన సంక్రాంతి పిండివంటలు

సంక్రాంతికి ప్రతి ఇంట్లో పిండివంటలు ప్రత్యేకం..
కరకరలాడే జంతికలు.. నోట్లో వేసుకుంటే కరిగిపోయే సున్నండలు..
తినేకొద్దీ తినాలనిపించే బొబ్బట్లు ఈ పండగ స్పెషల్‌గా చెప్పుకోవచ్చు..
అయితే పిండివంటల తయారీపై ధరల భారం పడుతోంది..
గతంలో ప్రతీ ఇంట్లో పెద్దమొత్తంలో తయారు చేసుకునే ఈ వంటకాలు..
ఇప్పుడు సంప్రదాయానికి చాలన్నట్లుగా ఉంటోంది..
సంక్రాంతి పిండివంటలపై ప్రత్యేక కథనం..



నానమ్మ చేసే సున్నుండలు.. అమ్మమ్మ వండే అరిసెలు.. అత్తమ్మ పెట్టే జంతికలు.. ఇవి పల్లెటూళ్లో సంక్రాంతి నెలలో కనిపించే దృశ్యాలు. జనవరి నెల చొరబడిందంటే చాలు అందరూ చాలా హడావుడిగా పెద్దపండుగకు ఏ వంటకాలు చేయాలని సన్నాహాలు చేసుకుంటారు. ఈ పిండివంటకాలకు కావలసిన సరుకులను సిద్ధంచేసుకుని ఇంటిల్లపాదీ వంటలు చేయడంలో నిమగ్నమవుతారు. మార్కెట్‌లో వంటనూనె, పప్పులు, బెల్లం, పిండి. పంచదార, గ్యాస్‌వంటి ధరలన్నీ చుక్కలనంటినప్పటికీ అనాదిగా వస్తున్న ఆచారాన్ని అనుసరిస్తూ భారమైనా ఈ పిండివంటలను తయారుచేస్తున్నారు. ఆరోగ్యానికి హానిచేసే రంగులు, ఇతర కెమికల్స్ కలపకుండా తయారుచేసే ఈ పిండివంటలకు ఎంతో ప్రాచుర్యం ఉంది. సంక్రాంతి పండుగలో వండిన ఈ పిండివంటలను నెలల తరబడి పిల్లలు, పెద్దలు తింటుంటారు. వీటిలో అరిసెలు, సున్నుండలు, పోకుండలు, జంతికలు, చెక్కవడలు, బెల్లంగవ్వలు, మైసూరుపాకం వంటివి ప్రధానమైనవి. వీటి తయారీకి ఊరూవాడా ఒకటే హడావుడి. ఇప్పుడు మిక్సీలు, గ్రైండర్‌లవంటి యంత్రపరికరాలు రావడంతో తిరగలి, రోకలి, రుబ్బురోళ్ళ వద్ద మహిళల సందడి కానరావడం లేదు. కానీ వంటల హడావుడి మాత్రం పోటాపోటీగా కనిపిస్తుంది. ఈ పిండివంటల తయారీని పల్లెల్లో ఓ యజ్ఞంలా చేపడుతున్నారు. కుటుంబ సభ్యులతోపాటు ఇరుగుపొరుగువారి సహాయంకూడా తీసుకుని ఆప్యాయతానురాగాల కలబోతతో ఈ వంటకాలను సిద్ధం చేస్తున్నారు.

### యాంత్రిక జీవనంలో కష్టమవుతోంది..

కమ్యూనికేషన్ విప్లవం పుణ్యమా అంటూ సంప్రదాయ ఆచారాలు కొనసాగించడం కష్టంగానే ఉంటోంది. ఉమ్మడికుటుంబ వ్యవస్థ బీటలువారిన నేపథ్యంలో ఆప్యాయంగా పలకరించే తెలుగు పలుకులు కరవవుతున్న పరిస్థితుల్లో.. ఈ సంక్రాంతి వంటకాలను తయారు చేయడం ఏ ఏడాది కాయేడాది కష్టంగా మారుతోంది. సాంకేతిక విప్లవం పల్లెసీమల సంస్కృతిని చిన్నాభిన్నం చేయడానికి ఓపక్క కంకణం కట్టుకున్నప్పటికీ.. పెద్దలు దాన్ని ఎదురునిలిచి ఈ పండుగల సంప్రదాయాలను కొనసాగిస్తున్నారు. పట్టణాలవారైతే ఈ పిండివంటలను చేయడానికి తగిన తీరిక, ఓపిక లేకపోవడం, మరికొందరికి ఎలా చేయాలో కూడా తెలియకపోవడంతో ఇటువంటి మహిళామణుల కోసం అంగట్లోనూ ఈ రకం పిండివంటలను అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు. దీంతో రొటీన్‌కు భిన్నంగా స్వీట్‌లు, హాట్‌లను పక్కనపెట్టి ఈ పండుగకు మార్కెట్‌లో దొరికే అరిసెలు, సున్నుండలువంటి సంప్రదాయ తీపి, కారం వంటకాలను జోరుగా కొనుగోలుచేస్తున్నారు. మొత్తానికే ఏదైతేనేం సంక్రాంతి పండుగకు మాత్రం ఈ పిండివంటలు ప్రతీఇంటా ఉండితీరాల్సిందే.






■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) యాజమాన్యం అందులో పని చేసిన కార్మికుల ఉసురు పోసుకుంటోంది. నష్టాల పేరుతో నిబంధనలకు విరు ద్ధంగా కంపెనీని మూసివేయడమే గాకుండా కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యం గాలికొదిలింది. వేతన బకాయిలు కూడా చెల్లించకుండా ముప్పు తిప్పలు పెడుతోంది. కంపెనీ ఆధీనంలో ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ఫ్యాక్టరీని విచ్ఛిన్నం చేసి వాటిని విక్రయించడం ద్వారా ఒకేసారి వందల కోట్లు గడించే ఆలోచనతో యాజమాన్యం కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటంతో నాలుగైదేళ్లుగా కార్మికులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ (ఏసీసీ) లిమిటెడ్ 1957లో మొదటి సారిగా మంచిర్యాల పట్టణంలో తమ శాఖను ప్రారంభించింది. ఆ సమయంలో యాజమాన్యం 200 ఎకరాలను కొనుగోలు చేసి కంపెనీని స్థాపించింది. ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం మరో 238 ఎకరా లను భూ సేకరణ చట్టం కింద సేకరించి ప్లాంటు యాజమాన్యానికి అప్పగించింది. కంపెనీని స్థాపించిన సమయంలో యాజమాన్యం 1200 మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జవనోపాధికి బాటలు వేసింది.



# మా.. పొట్ట కొట్టొద్దు

- మూసివేత దిశగా ఎంసీసీ!
- నాడు ఘనం.. నేడు దయనీయం
- ఏడాదిన్నర కాలంగా ప్లాంట్ బ్రేక్‌డౌన్
- మసకబారుతున్న 60 ఏండ్ల చరిత్ర
- కార్మికులను క్వార్టర్ల నుంచి పంపించే యత్నం
- కార్మికుల క్వార్టర్లు, స్థలాలు రెంట్‌కు..
- భారీగా పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు
- వందల కోట్ల ఆస్తుల అమ్మకం కోసమేనని ఆరోపణలు
- నష్టాల పేరుతో సిమెంట్ కంపెనీ మూసివేత
- వేతన బకాయిలు, బాగోగులు పట్టని యాజమాన్యం
- కోర్టులో కేసు ఉండగానే ఈ వేలం దిశగా యత్నాలు
- వారం రోజులుగా మూకుమ్మడిగా ధర్నా చేస్తున్న కార్మికులు
- ఎంసీసీ కంపెనీ విచ్ఛిన్నానికి కుట్ర




జిల్లా కేం ద్రంలోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) యాజమాన్యం అందులో పని చేసిన కార్మికుల ఉసురు పోసుకుంటోంది. నష్టాల పేరుతో నిబంధనలకు విరు ద్ధంగా కంపెనీని మూసివేయడమే గాకుండా కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యం గాలికొదిలింది. వేతన బ కాయిలు కూడా చెల్లించకుండా ముప్పు తిప్పలు పెడు తోంది. కంపెనీ ఆధీనంలో ఉన్న భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ఫ్యాక్టరీని విచ్ఛిన్నం చేసి వాటిని విక్రయించడం ద్వారా ఒకేసారి వందల కోట్లు గడించే ఆలోచనతో యాజమాన్యం కార్మిక చట్టాలకు వ్యతిరేకం గా వ్యవహరిస్తుండటంతో నాలుగైదేళ్లుగా కార్మికులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు.

**ఇదీ కంపెనీ నేపథ్యం...**

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ (ఏసీసీ) లిమిటెడ్ 1957లో మొదటి సారిగా మంచిర్యాల పట్టణంలో తమ శాఖను ప్రారంభించింది. ఆ సమయంలో యాజమాన్యం 200 ఎకరాలను కొనుగోలు చేసి కంపెనీని స్థాపించింది. ప్రజలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయనే ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం మరో 238 ఎకరా లను భూ సేకరణ చట్టం కింద సేకరించి ప్లాంటు యాజమాన్యానికి అప్పగించింది. కంపెనీని స్థాపించిన సమయంలో యాజమాన్యం 1200 మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి జవనోపాధికి బాట వేసిం ది. కార్మికుల సంక్షేమంలో భాగంగా అన్ని సౌకర్యాలతో కూడిన 251 క్వార్టర్లు, ఆసుపత్రి, పాఠశాల, తదితర వసతులు కల్పించింది. కంపెనీ లాభాల బాటలో పయనిస్తుండటంతో భవిష్యత్ అవసరాల కోసం వివిధ ప్రాంతాల్లో సుమారు 450 ఎకరాల భూములను కూడబెట్టింది. అనంతరం జరిగిన కొన్ని ప్రతికూల పరిస్థితు ల కారణంగా 2004లో యాజమాన్యం ప్లాంటును అ మ్మకానికి పెట్టింది. రూ. 33 కోట్లు వెచ్చించి కంపెనీని సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసిన స్థానిక పారిశ్రామిక వేత్తలు భాగస్వామ్య పద్ధతిలో మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ)గా నామకరణం చేశారు. 2004లో 438 మంది కార్మికులు ఉండగా నూతన యాజమా న్యం బాధ్యతలు స్వీకరించిన అనంతరం వలంటరీ రి టైర్మెంట్ ప్రకటించి 200 మంది కార్మికులను స్వచ్ఛంద పదవీ విరమణ కింద తొలగించింది. మిగిలిన 238 మందితో ఉత్పత్తి ప్రారంభించగా మంచి డిమాండ్ ఉండటంతో కొంతకాలం పాటు లాభాల బాటలో పయనించింది.



**కంపెనీ విచ్ఛిన్నానికి కుట్ర...**

యాజమాన్యం అంతర్గత ఒప్పందం ప్రకారం నిర్వహణ బాధ్యతలను 2007లో మరో భాగస్వామికి అప్ప గించింది. అనంతరం ఆ భాగస్వామి కంపెనీని సొం తం చేసుకునేందుకు మిగతా పార్టనర్లకు సెటిల్‌మెం ట్లు చేసి వారిని బయటకు సాగనంపారు. ఆ సమ యంలో మంచిర్యాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం విపరీతంగా పుంజుకోవడం, భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో నూతన యాజమాన్యం కంపెనీ విచ్ఛిన్నానికి ప్రణాళికలు రచించింది. కంపెనీ ఆధీనం లో భూముల విలువ సుమారు రూ. 1500 కోట్ల వరకు ఉంటుందని లెక్కలు వేసిన యాజమాన్యం వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలని భావించి ఉద్దేశ్యపూర్వ కం గా ఉత1్పత్తిని తగ్గించడం, నష్టాల పేరుతో కార్మికులను వదిలించుకొనే ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్ర మంలోనే కోవిడ్ సమయంలో సెటిల్‌మెంట్ల పేరుతో 20 మంది




కార్మికులను తొలగించింది. ఇక కంపెనీలో 95 మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా వారిని కూడా దశల వారీగా సాగనంపింది. చివరిగా 53 మంది కార్మి కులు మిగలగా 2020లో కంపెనీని అర్ధాంతరంగా మూ సివేయడంతో కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయాయి.

**పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు....**

కంపెనీ యాజమాన్యం మారినప్పటి నుంచి విద్యుత్ బిల్లులు బకాయిలు కుప్పలు తెప్పలుగా పేరుకుపో యాయి. 2008 నుంచి ఏకంగా రూ. 11 కోట్ల మేర బకా యిలు పడింది. ఫ్యాక్టరీకి సర్వీసు నెంబరు ఎంసీఎల్- 008 పై రూ. 10 కోట్ల 35 లక్షల 47వేల 606, సున్న పురాయి తవ్వకాల కోసం క్వారీలో ఏర్పాటు చేసిన సర్వీ సు నెంబరు ఎంసీఎల్-014పై మరో రూ. 9 లక్షల 69 వేల 219 బకాయిలు ఉన్నాయని పేర్కొంటూ పలుమా ర్లు నోటీసులు జారీ చేసిన విద్యుత్‌శాఖ అధికారులు 2019 ఆగస్టు 10న క్వారీకి, అదే ఏడు నవంబరు 21న ఫ్యాక్టరీకి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో యాజమాన్యం నిరవధికంగా కంపెనీని మూసి వేసింది. ఉద్దేశ్యపూర్వకంగానే యాజమాన్యం విద్యుత్ బిల్లులు చె ల్లించకుండా బకాయి పడిందనే ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి.

**కేసు ఉండగానే ఈ-వేలానికి యత్నం...!**

ఎంసీసీ యాజమాన్యం, కార్మికుల మధ్య నెలకొన్న వివాదం కోర్టులో కేసుల వరకు వెళ్లింది. గత నాలుగైదు సంవత్సరాలుగా కేసు పెండింగులోనే ఉంది. ఈ క్రమం లో యాజమాన్యం గతంలో ఓ బ్యాంకులో తీసుకున్న రుణం విషయమై నోటీసులు జారీ అయ్యాయి. కంపెనీ రుణం తిరిగి చెల్లించకపోవడంతో కంపెనీకి చెందిన ఆస్తులను ఆన్‌లైన్ విధానంలో వేలం వేయాలని బ్యాంకు నిర్ణయించినట్లు కార్మికులు చెబుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించకుండా వేలం వేయడాన్ని అడ్డు కొనే క్రమంలో గత వారం రోజులుగా కార్మికులు ఫ్యాక్టరీ వద్ద మూకుమ్మడి ధర్నా చేస్తున్నారు. తాజాగా సోమవారం కుటుంబాలతో కలిసి ఆంధోళనకు దిగిన కార్మికులు వేలం వేయాలన్న ఆలోచనను బ్యాంకు అధికారులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.



# కల.. నెరవేరే వేళ..

- 16న ఆదిలాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి
- కొరటా-చనాఖా పంప్ హౌస్ నుంచి నీటి విడుదల ప్రారంభం
- హాజరుకానున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్
- బ్యారేజ్, పంప్ హౌస్, మెయిన్ కెనాల్ పూర్తి
- సదర్మాట్ బ్యారేజీని ప్రారంభించనున్న సీఎం
- జిల్లా కేంద్రంలో బహిరంగ సభ
- ఏర్పాట్లలో అధికారులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

సీఎం ఆదిలాబాద్ పర్యాటన ఖరారైంది. ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు విచ్చేయనున్నారు. కొరటా–చనాఖా బ్యారేజ్ నిర్మాణంలో భాగంగా మెజార్టీ పనులు ఇప్పటికే పూర్తయిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పంప్ హౌస్ నుంచి నీటి విడుదల కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారిక షెడ్యూల్ కూడా విడుదలైంది. ముఖ్యమంత్రి ఆ రోజు ఉదయం హైదరాబాద్ నుంచి బయల్దేరి 12 గంటల వరకు భోరజ్ మండలం హత్తిఘాట్ వద్ద పంప్ హౌస్ వద్దకు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకోనున్నారు. అక్కడ శిలాఫలకం ఆవిష్కరించి మెయిన్ కెనాల్ వద్ద పూజ కార్యాయాల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మరో వైపు పార్టీ శ్రేణులు భారీ జనసమీకరణకు కసరత్తు చేస్తున్నారు.

### 16న సదర్మాట్ బ్యారేజీని ప్రారంభించనున్న సీఎం

జిల్లాను మరింత సస్యశ్యామలం చేసే దిశగా మరో అడుగు పడుతోంది. దాదాపు పదేళ్లపాటు గోదావరినదిపై మామడ మండలం పొన్కల్ వద్ద నిర్మాణం కొనసాగిన సదర్మాట్ బ్యారేజీ ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 16న బ్యారే జీని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లాకు రానున్నారు. అనంతరం నిర్మల్‌లో నిర్వహించనున్న బహిరంగసభలో పాల్గొననున్నారు. ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా రేవంత్ రెడ్డి జిల్లాకు రానున్నారు. బ్యారేజీ ప్రారంభం, పబ్లిక్ మీటింగ్ రెండు కార్యక్రమాలూ ఉండడంతో జిల్లా ఉన్నతాధికారుల తోపాటు కాంగ్రెస్ నాయకులూ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. భారీ జనసమీకరణలో పార్టీ శ్రేణులో బిజీబిజీ ఉన్నారు. జిల్లాకు తొలిసారిగా వస్తున్న సీఎం సభను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### వైఎస్సార్ ప్రతిపాదన..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి వేసిన తొలిఅడుగు ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. గోదావరిపై బ్యారేజీ నిర్మాణా నికి వైఎస్సార్ తన హయాంలో ప్రతిపాదనలు పూర్తి చేశారు. నీటినిల్వ కోసం చేపట్టిన ఈ బ్యారేజీ పనులు 2016లోనే ప్రారంభమయ్యాయి. అధికారికంగా 2017లో అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు పనులు ప్రారంభించారు. దాదాపు రూ.520 కోట్ల వ్యయంతో పదేళ్లపాటు నిర్మాణ పనులు కొనసాగాయి. నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో 1,200 ఎకరాల ముంపు భూములు ఉండగా, 18 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో దీన్ని నిర్మించారు.



### పర్యటన ప్రతిష్టాత్మకంగా...

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి జిల్లాకు తొలిసారి రానుండటంతో అటు జిల్లా అధికారులు, ఇటు కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటు న్నారు. బ్యారేజీ వద్ద పనులు పూర్తిచేయడం, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ అభిలాష అభి నవ్, ఎస్పీ జానకీషర్మిల, ఇరిగేషన్ అధికారులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. ఇప్పటికే ఓసారి జిల్లా ఉన్నతాధికారులు పొన్కల్ వద్ద బ్యారేజీని పరిశీలించి వచ్చారు. మరోవైపు జిల్లా కేంద్రంలో బహిరంగస భను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు శ్రమిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుడు బొజ్జు పటేల్, నిర్మల్ నియోజకవర్గ కూచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అర్జుమన్, గణేష్‌చక్రవర్తి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ బహిరంగ సభస్థల ఏర్పాట్లను సోమవారం పర్యవేక్షించారు.



'ఢిల్లీ' వేడుకలకు

## వీగాం ఒగ్గు కళాకారులు

**భీమిని, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని వీగాం గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారులు బొప్పనపల్లి రవి, అమరగొండ అజయ్ జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో ఒగ్గుడోలు ప్రదర్శనకు రవి, అజయ్ ఎంపికయ్యారు. జనగామ జిల్లాకు చెందన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, జాతీయ అవార్డు గ్రహీత ఒగ్గు రవి ఆధ్వర్యంలో ఈ నెల 8న ఢిల్లీకి వెళ్లారు. ఈ నెల 25 వరకు రిహార్సల్స్ చేసి 26న కర్తవ్యపథ్ వేదికగా గణతంత్ర వేడుకల్లో ఒగ్గుడోలు ప్రదర్శన ఇవ్వనున్నారు. సౌత్ జోన్, సెంట్రల్ జోన్ కల్చరల్ నుంచి 30 మందిని ఎంపిక చేయగా జిల్లాకు చెందిన రవి, అజయ్‌కి అవకాశం దక్కింది.

## యాసంగి సాగు జోరు

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి సాగు జోరుగా సాగుతోంది. వానాకాలం ధాన్యం విక్రయాలను పూర్తి చేసుకున్న రైతాంగం ఇప్పుడిప్పుడే యాసంగి సీజన్‌కు సిద్ధమవుతోంది. దుక్కులు దున్నుతూ నాట్లు వేయడం మొదలు పెట్టారు. దీంతో జిల్లాలో యాసంగి సాగు పనులు జోరందుకున్నాయి. ఈ ఏడాది యాసంగిలో జిల్లాలో 38,212 ఎకారాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఆయా పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసినట్లు ప్రకటించారు. జిల్లాలో యాసంగి సాగుకు ప్రణాళికలను వ్యవసాయశాఖ అధికారులు ఖరారు చేశారు. వానాకాలం సీజన్‌లో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో జిల్లాలోని చెరువులు, కుంటలు, బావులు, ప్రాజెక్టులు, బోరు బావులు నీటితో కళకళలాడుతు న్నాయి. భూగర్భ జలాలు సరిపడా అందుబాటులో ఉన్నా యి. దీంతో యాసంగి సాగుకు అన్ని రకాల పంటలు వేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో వివిధ పంటల సాగు అంచనా ఎరువులు అవసరాల పై కార్యచరణను వ్యవసాయశాఖ సిద్ధ చేసింది. జిల్లాలో యాసంగి సీజన్‌లో సుమారు 38,212 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తారన్న అంచనా ఉంది. ఇందు లో ప్రధానంగా వరి పంటను సాగు చేయను న్నారు. జిల్లాలో వరి పంట 17,844 ఎకరాలు, పెసర 652 ఎకరాలు, జొన్న 12,075, మొక్కజొన్న 3941 ఎకరాలు, గోధుమలు 659 ఎకరాలు, శెనగ 2785 ఎకరాలు ఇతర పంటలు 256 ఎకరాలలో సాగు అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలు ఖరారు చేశారు. జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల కోసం వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులను రైతులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో యాసంగి సాగుకు యూరియా 88,120 బస్తాలు, డీఏపీ 38,200 బస్తాలు, అవసరముంటుందని అంచనా వేశారు. జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే అత్యధిక వర్షపాతం నమోదైంది. జిల్లాలోని 15 మండలాలలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో నీటి నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. జిల్లాలో సరాసరి భూగర్బ నీటి మట్టం 9.15 మీటర్లకు చేరుకుంది. నీటి నిలువలు అందుబాటులో ఉండటంతో యాసంగి సీజన్‌లో వరి సాగు పెరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు. వరితో పాటు జొన్న, శనగ ఇతర అంతర పంటలను సాగు చేయనున్నారు. గ్రామాల్లో దుక్కులు దున్నుతూ నాట్లు వేయడం మొదలు పెట్టారు. ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయడం, ట్రాక్టర్, డీజిల్, పెట్రోల్, కూలీలకు పెట్టుబడు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద రైతు భరోస పథకం ద్వారా ఎకరానికి రూ. 7500 చొప్పున రెండు విడతల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం తాజాగా సంక్రాతికి రైతు భరోసా అందిస్తామని ప్రకటించడంతో రైతులు వేచి చూస్తున్నారు.

## కాగజ్‌నగర్ ఎఫ్‌డీవోగా అప్పయ్య బాధ్యతలు



**కాగజ్‌నగర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఎఫ్‌డీవోగా ఎ.అప్పయ్య నియామకమయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన సుశాంత్ సుఖదేవ్ బోబడే(ఐఎఫ్ఎస్) పదోన్నతిపై నిర్మల్ జిల్లా అటవీశాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వరంగల్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్‌డీవోగా సేవలందిస్తున్న అప్పయ్యను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం సాయంత్రం ఆయన పట్టణంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎఫ్ఆర్‌వోలు, డిప్యూటీ ఎఫ్ఎర్వోలు, ఎఫ్ ఎస్వోలు, ఎఫ్‌బీవోలు సిబ్బంది స్వాగతం పలికారు. కాగా 2007 నుంచి 2011 వరకు అప్పయ్య కాగజ్‌నగర్ డివిజన్‌లోని బెజ్జూర్, కర్జెల్లి ఎఫ్ఆర్‌వోగా సేవలందించారు.

మద్యానికి బానిసై

## యువకుడు ఆత్మహత్య

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**



మద్యానికిబానిసై యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డులో నివాసం ఉంటున్న ఎల్చల సాయిరాం (30) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్ర మంలో ఐదేళ్లుగా తెల్లకల్లుకు బానిసయ్యాడు. ఆదివా రం రాత్రి తాగిన మైకంలో ఇంట్లో చీరతో ఉరేసుకున్నా డు. మృతుని భార్య నికిత ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

**ముథోల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దాగం గ్రామానికి చెందిన డాకే సురేఖ (16) నిజామాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై షేక్ జుబేర్ తెలిపారు. సదరు బాలిక ఈనెల 6న కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగింది. వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన తల్లి సావిత్రి బాయి గమనించి చికిత్స నిమిత్తం భైంసా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు నిజామాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మృతురాలి తండ్రి ఘన్‌శామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జుబేర్ వెల్లడించారు.

## ప్రమాద మృతుడు ఆస్నాద వాసి

**చెన్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అక్కెపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఆస్నాద గ్రామ వాసి పెద్ద పోలు సంపత్ గౌడ్ (40)గా సోమవారం పోలీసులు గుర్తించారు. చెన్నూర్ నుంచి సిరోంచ వైపునకు వెళ్తున్న కారును చెన్నూర్ వైపు వస్తున్న ఇసుక లారీ అక్కెపల్లి బస్టాప్ సమీపంలో ఢీ కొట్టడంతో సంపత్ గౌడ్ కారులో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రాణం తీసిన చేపల వేట

### వలకు చిక్కుకుని మత్స్యకారుడు మృతి

**లక్ష్మణచాంద, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

చేపల వేటకువెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోన్ మండలంలోని గాంధీనగర్‌కు చెందిన శంకర్ (35) ఆదివారం సాయంత్రం చేపల వేటకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వెళ్లాడు. ప్రమాదవ శాత్తు వల కాలుకు చుట్టు కోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. సోమవారం ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై దేవన్న తెలిపారు.



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
# విద్యా సంస్థల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

■ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మున్సిపల్ ■ ఎన్నికల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలి ■ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్‌టి., బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల





కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలో పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆప్షన్ పదవులపై నేతల కన్ను

■ ప్రతీ పంచాయతీలో ముగ్గురు సభ్యులకు అవకాశం
■ 335 పంచాయతీలు ■ 1005 మందికి అవకాశం

**ఆసిఫాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వం పంచాయతీలకు డిసెంబరు 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్తపాలకవర్గాలు కొలువుదీరాయి. సర్పంచులు, ఉపసర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే పనిలో పడ్డారు. సర్పంచుగా, వార్డు సభ్యులుగా పోటీ చేయని రాజకీయ నేతల కన్ను కో-ఆప్షన్ పదవిపై పడింది. కో-ఆప్షన్ గతంలో మండల పరిషత్‌లో, జిల్లా పరిషత్‌లో, మునిసిపల్ కౌన్సిల్‌లోనే ఉండేవి. మండల, జిల్లా పరిషత్‌లలో మైనార్టీలకు మాత్రమే అవకాశం ఉంటుంది. మున్సిపల్, కార్పొరేషన్లపై మైనారిటీలతో పాటు ఇతరవర్గాల సభభ్యులకు కూడా అవకాశం ఉంటుంది. ఎమ్మెల్యే ఎవరిని నియమిస్తే వారికే పదవి వరించేది. పంచాయతీరాజ్-2018 నూతన చట్టం ప్రకారం పంచాయతీలలో ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులను నియమించాలని పేర్కొంది. దీని ప్రకారం ప్రతీ పంచాయ తీలో ఈ పదవులపై అసక్తి ఏర్పడింది. ఎవరికి వారు సర్పంచులతో, ఎమ్మెల్యేలతో పైరవీలకు సిద్ధం అవుతున్నారు.

**పంచాయతీకి ముగ్గురు చొప్పున...**
జిల్లాలోని 335 పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయతీకి ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులను నియమించానున్నారు.



దీంతో జిల్లాలోని 335 పంచాయతీల్లో 1005 మంది కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్నారు.

**కేవలం సలహాదారులుగానే....**
కో- ఆప్షన్ సభ్యులకు గ్రామసభల్లో, పంచాయతీ సమావేశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో సమానంగా హెూదా, ప్రొటోకాల్ కూడా ఉంటుంది. వీరు సమావేశాల్లో పాల్గొని చర్చలు, సూచనలు చేయవచ్చు. కానీ ఏదైనా తీర్మానంపై ఓటు వేసే హక్కు వీరికి ఉండదు. కేవలం సలహాదారులుగానే ఉండాల్సి ఉంటుంది.

**ఎంపికకు అర్హతలు...**
గ్రామంలోని మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలిని తప్పకుండా ఎంపిక చేయాలి. గ్రామ అవసరాల రీత్యా స్థలం ఇచ్చిన దాతను కో-ఆప్షన్ సభ్యుడిగా ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఏదైనా ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగం చేసి విరమణ పొందిన ఒకరిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ నేతలు ఎవరిని అనుకుంటే వారికి పదవి వచ్చే అవకాశాలున్నాయి.

**ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడకపోయినా...**
గ్రామ పంచాయతీల్లో కో- ఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీకి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. అయినా గతంలోలాగా కో-ఆప్షన్ సభ్యులను తీసుకుంటారన్న నమ్మకంతో ఆశావహులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు సాగిస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో ఏపార్టీ వారికి మెజార్టీ ఉంటే వారు ఎన్నుకున్న వారే కో- ఆప్షన్ సభ్యులవుతారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాక చూద్దాంలే అని ఊరుకుంటే అప్పటికే మాట ఇచ్చామంటారేమోనని ఆశావహులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు.

## క్రీడలకు చెన్నూర్
# పెట్టింది పేరు చెన్నూర్

**చెన్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో క్రీడలకు చెన్నూర్ పెట్టింది పేరని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథవు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల మైదానంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శివకృష్ణ వాలీబాల్ పోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు.కార్యక్రమంలో రామయ్య, కొండపాక చారి, జాడి తిరుపతి, వెంకటనర్సయ్య, కేవీఎం శ్రీనివాస్, పీఈటీలు పాల్గొన్నారు.

## బూత్ నిర్మాణ అభియాన్
# విజయవంతం చేయాలి

**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, కృష్ణమూర్తి, మాచర్ల సంతోష్, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను కాంగ్రెస్

**సిరికొండ, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ నిజం చేస్తోందని బోథ్ కాంగ్రెస్ ఇంచార్జీ ఆడే గజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని పోన్న గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం సందర్భంగా ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రతీ ఒక్క పేదవానికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు.

# కవి సమ్మేళనం నిర్వహించాలి

**ముథోల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**
ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని కవి సమ్మేళనం ఏర్పాటు చేయాలని తెలంగాణ తెలుగు కళానిలయం అధ్యక్షులు, కవి జాధవ్ పుండలిక్ రావు పాటిల్ కోరారు. మన పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతికలు ఇటువంటి పండుగలా ఔన్నత్యాన్ని తెలియజేయటానికి కవి సమ్మేళనాలు దోహదపడతాయని, మరోవైపు తెలుగు భాష పరిరక్షణకు కవి సమ్మేళనాలు ఉపయోగపడతాయన్నారు.

## కరివేపాకు తింటే
# ఎంతో ఆరోగ్యం

» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**
ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**
కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**
కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.



## గ్రావెల్ రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని మక్కల్ గ్రామం లో పొలం బాట కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సులభంగా వెళ్లేం దుకు సౌకర్యంగా ఉండేలా, గ్రామ రైతులతో మాట్లాడిన ఆయన, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, పంటల రవాణా మరింత సులభం కానుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కీలకంగా మారుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి జరిమానా

**ఇచ్చోడ, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

బైండోవర్ ఉల్లంఘించిన ఇద్దరికి జరిమానా విధించినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. సోమవారం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. గుడిహత్నూర్ మండలంలోని మచ్చపూర్‌కు చెందిన జాదవ్ విజయ్, నేరడిగొండ మండలంలోని వాగ్గరికి చెందిన రాథోడ్ సలంత గుడుంబా తయారు చేస్తూ పలుమార్లు పట్టుబడడంతో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అయిన ప్పటికీ మానుకోక పోవడంతో విజయ్‌కు రూ.40వేలు, రాథోడ్ సలంతకు రూ.21వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**ముథోల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దేగాంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వాలేగాం గ్రామానికి చెందిన పోతన్న సోమవారం ద్విచక్ర వాహనంపై దేగాం వైపు బయలుదేరాడు. ఆదే సమయంలో దేగాం గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్ పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళ్తుండగా బస్టాండ్ వద్ద రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఘటనలో పోతన్న, లక్ష్మణ్, గోదావరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించగా క్షతగాత్రులను భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## దేవునిగూడెంలో ఏఈఓ ఫోన్ చోరీ

**జన్నారం, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని దేవునిగూడెం గ్రామ వ్యవసాయ శాఖ ఏఈఓ అక్రమ్ ఫోన్ చోరీకి గురైంది. సోమవారం ఆయన దేవునిగూడెం రైతు వేదికలో ఫార్మసి రిజిస్ట్రీ విధులను నిర్వహించారు. ఆ సమయంలో ఓటీపీలు రాలేదు. దీంతో ఆయన ఫోనును చార్జింగ్ పెట్టారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఫోనును అపహరించారని వెల్లడించారు. దీంతో ఆయన 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు








### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దండేపల్లి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన అగిడి పవన్ నిర్మించుకున్న ఇంటికి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ కొత్తగూడెం లోని మొదటి వాడకు చెందిన కాలనీవాసులు తమ త్రాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ వెల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన పి. రవీందర్ తనకు గల భూమి రికార్డులలో తక్కువగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వడుగుల శాంత తమ గ్రామంలో బంజరు దొడ్డి ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. సి ఐ టి యు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు 2018- 19, 2019- 2020 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా నర్సరీలలో పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కోరారు. భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల చంద్రయ్య తాను గొర్రెల కాపరిని అని, వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు చనిపోగా, 2 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం చింతపూడి గ్రామ రైతులు తమ గ్రామంలో గల చిర్రకుంట చెరువును కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వ్యవసాయ బోర్లు వేయడంతో చెరువు కింద ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా విద్యాధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మనిషి విజ్ఞానంతో పాటు విలువలతో ఎదగాలని బోధించిన మహనీయుడు అని, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నాటారని అన్నారు. “లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి” అని చెప్పిన వివేకానంద సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. నేటి యువత ఆయనను స్పూర్తిగా తీసుకోవాలని, యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి, ఉత్తమమైన మనసు, దృఢ సంకల్పం, సేవా ధృక్పథంతో యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. బజార్‌హత్నూర్‌కు చెందిన సిడాం సుధాకర్ రుణం అందించాలని, కాసిపేట మండలం రెగులగూడకు చెందిన ప్రళయ బీఎస్సీ నర్సింగ్ చదువు కొరకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. వివిధ ప్రాంతాల నుండి



వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అం దజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**గుడిహత్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**



బైండోవర్‌ను ఉల్లంఘించి గుడుంబా తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుడిహత్నూర్ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ విజయ్ పలుమార్లు గుడుంబా తయారు చేస్తూ పట్టుబడడంతో బైండోవర్ చేయించడం జరిగిందన్నారు. అయినా పద్ధతి మార్చుకోకుండా గుడుంబా అమ్మకాలు కొనసాగిస్తుండటంతో జాదవ్ విజయ్‌కు రూపాయలు నలభై వేల జరిమానా విధించి అట్టి మొత్తంను చలాన్ రూపంలో వసూలు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలలో బైండోవర్ ఉల్లంఘించిన కేసులలో 26 మంది నుండి తొమ్మిది లక్షల 31 వేల జరిమానా విధించి చలాన్ రూపంలో వసూలు చేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసిన విక్రయించినా కఠిన చర్యలు తీసుకోని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.



## కన్నుల పండువగా గోదారంగనాయకుల కల్యాణం

**ఖానాపూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్‌లో గల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణం మహోత్సవం సోమవారం వేద పండితులు చక్రపాణి వాసుదేవ చార్యులు ఆధ్వర్యంలో జరిగింది. ధనుర్మాస వ్రత మహోత్సవాలు భాగంగా వేద పండితులు చక్రపాణి వాసుదేవ చార్యులు, అర్చకులు చక్రపాణి నర్సిం హామూర్తి, వొద్దిపర్తి వెంకటరమణ చార్యులు, సందీప్ శర్మ వేద మంత్రోచ్చారణాల మధ్య అత్యంత వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం వైభవం గా నిర్వహించారు. లోక కల్యాణం కోసం జరిగే ఈ పవిత్ర కల్యాణ వేడుకను వివిధ గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చి తిలకించారు. మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, రాము, నిమ్మల రమేష్, మంత్రారాజ్యం సురేష్, రచమల్ల రాజశేఖర్, వెన్నం అంజయ్య, లింగాల రాము, లక్ష్మన్, తోట హన్మంత్, బండారి కిషోర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు
# ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి




**మంచిర్యాల, జనవరి 12 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు అడ్డుకోవద్దు



### డీఎఫ్‌వో కార్యాలయం ఎదుట అఖిల పక్ష ధర్నా

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** ఆదివాసీల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అటవీశాఖ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. డీఎఫ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ.. దుబ్బగూడ గ్రామానికి 11 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, గ్రామానికి చెందిన లేతుబాయి ఎకరం భూమిని దానం చేసినట్లు తెలిపారు. తహసీల్దార్ రెవెన్యూ భూమిగా నిర్ధారిస్తూ అఫిడవిట్ జారీ చేశారని పేర్కొన్నారు. అందులో నిర్మాణ పనులు ప్రారంభించగా, అటవీశాఖ అధికారులు అడ్డుపడటం సరికాదన్నారు. నిర్మాణాలు కొనసాగేలా చూడాలన్నారు. అనంతరం శిక్షణ ఐపీఎస్ చిన్న చిన్న బూస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లంకా రాఘవులు, సాజిదొద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సాత్నాల మండలం దుబ్బగూడలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట చేపట్టిన ఆందోళనకు సంబంధించిన స్థలం సాత్నాల రిజర్వు అటవీ ప్రాంతంలోకి వస్తుందని డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావు పాటిల్ ప్రకటనలో తెలిపారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా అటవీ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాన్ని చూపించడం జరిగిందని తెలిపారు. దీనిపై ఒక కుటుంబం మాత్రమే అభ్యంతరం చెప్పి రిజర్వ్ ఫారెస్ట్ స్థలంలో ఇంటి నిర్మాణానికి యత్నిస్తుందని పేర్కొన్నారు. వారిపై అటవీ నేరం కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. అటవీ, పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేస్తూనే ఆదివాసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.




## జాతీయస్థాయి
# పోటీల్లో గోల్డ్ మెడల్

**ఖానాపూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** మండలంలోని సింగాపూర్‌కు చెందిన నాగలక్ష్మి అర్నిస్ (కర్ర యుద్ధక్రీడ) జాతీయస్థాయి చాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. గ్రామంలోని కార్మూరి గంగామణి, లక్ష్మణ్ దంపతుల కుమార్తె నాగలక్ష్మి ఆదిలాబాద్‌లోని మావల బాలికల ఎంజేపీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. 2023లో హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం, 2024లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో బ్రౌంజ్‌మెడల్ సాధించింది. 9 నుంచి 11వరకు ఢిల్లీలోని కపాస్ హేర స్టేడియంలో అర్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ అండర్-17 పోటీల్లో బంగారు పతకం సాధించింది. జమ్మూకశ్మీర్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ అర్నిష్ పోటీల్లో పాల్గొననుంది.

## నార్నూర్ గాంధీచౌక్‌లో స్పెషల్ డ్రైవ్

**నార్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** నార్నూర్ గాంధీచౌక్ వద్ద ఏఎస్సై గణపతి ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మైనర్లు (18 ఏళ్ల లోపు వారు) వాహనాలు నడపడంపై పోలీసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లైసెన్స్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదమని వాహనదారులకు అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

## నిర్మల్ చరిత్రకు
# అరుదైన గుర్తింపు

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'కొత్త తెలంగాణ చరిత్ర బందం' ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'తెలంగాణ పురదర్శ నం'చరిత్ర సదస్సులో నిర్మల్ చరిత్రకు అరుదైన గుర్తింపు లభించింది. పట్టణానికి చెందిన చరిత్రకారుడు ధోండి శ్రీనివాస్ 'నిర్మల్ చరిత్ర' 'నిర్మల్ రాజులు- వారి పరిచయాలు' డాక్యుమెంటరీ వీడియోలు ప్రదర్శించారు. కోటలు, బురుజులు, చారిత్రక కట్టడాలు, రాజుల పరాక్రమం కళ్లకు కట్టినట్లు చూపించాయి. రాష్ట్రంలోని పలువురు ప్రముఖ చరిత్రకారులు, మేధావులు ఆసక్తిగా వీక్షించడం విశేషం. శ్రీనివాస్ చారిత్రక పురోగమనం అక్ష రాలకందనిదని కొత్తతెలంగాణ చరిత్రబృందం కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. భావితరాలకు అందించడమే లక్ష్యం బెస్త వార్పేట్ కాలనీకి చెందిన ధోండి శ్రీనివాస్ ప్రైవేటు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. స్వతహాగా నిర్మల్ చరిత్రపట్ల మక్కువ కలిగిన ఆయన 'హిస్టరీ ఆఫ్ నిర్మల్' పేరిట నిర్మల్లపేరిట యూట్యూబ్ చానల్ నిర్వహిస్తున్నారు. నిర్మల్ చరిత్రను భావితరాలకు అందించడమే తన లక్ష్యమని ఆయన చెబుతున్నారు.



# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి చంద్రయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దూట రాజేశ్వర్, కొత్తపల్లి మహేందర్, మర్సుకోల తిరుపతి, రాధ బాయ్, నీలా బాయ్, రాజ్ కుమార్, సిద్ధం రాజేశ్వర్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ పట్టణంలో నాకాబందీ

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం రాత్రి 8గంటల నుంచి 10.30వరకు పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు జిల్లా సరిహద్దులోని మహారాష్ట్ర సరిహద్దుల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లను, వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంత జీవనం గడపాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అక్రమ రవాణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదుతో పాటు నంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు.









# పని ప్రదేశాల్లో మహిళల రక్షణే ధ్యేయం

- పోష్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

ప్రతి మహిళకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే పోష్ చట్టం ఉద్దేశమని, ఈ చట్టం పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధం, పరిష్కారం, పోష్ చట్టం అమలుపై జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ పోష్ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇళ్లలో, ఇతర పనిచేసే మహిళలకు లైంగిక వేధింపుల నుండి రక్షణ లభిస్తుందన్నారు. ప్రతి సంస్థలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి నోటీస్ బోర్డులో ఉంచాలని, ఉద్యోగులకు ఈ చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి మహిళకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడమే పోష్ చట్టం ఉద్దేశమన్నారు. ఈ కమిటీని ఏర్పాటు చేయకపోయినా లేదా చట్టాన్ని పాటించకపోయినా యజమానికి రూ.50 వేల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. బాధితులు లైంగిక వేధింపులు జరిగిన నాటి నుండి 3 నెలల లోపు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చనీ, విచారణను 90 రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ పోర్టల్ https:// shebox.wcd.gov.in ద్వారా బాధితులు నేరుగా తమ ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చనీ అన్నారు. జిల్లాలో అంతర్గత కమిటీ లేని సంస్థల కోసం అసంఘటిత రంగ కార్మికుల కోసం "లోకల్ కమిటీ" అందుబాటులో ఉందనీ, మహిళలు తమ సమస్యల పరిష్కారానికి 181 ఉమెన్ హెల్ప్‌లైన్‌ను సైతం ఆశ్రయించవచ్చని తెలిపారు. అనంతరం పోష్ చట్టం పుస్తకాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుల అవసరాలు తీర్చేందుకే ఇసుక రీచ్‌లు

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, శాఖ మంత్రి గడ్డం వివేకానంద
- పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

**కోటపల్లి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**



స్థానికుల అవసరాలు తీర్చేందుకే ఇసుక రీచ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్‌వెంక టస్వామి అన్నారు. సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఇసుక రీచ్‌ను ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ తక్కువ ధరకు గోదావరి ఇసు కను అందించడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసు కుంటామని, ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో మన ఇసుక వాహనం వెబ్‌సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధ రలకు అధికారికంగా ఇసుకను అందిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జీపీఎస్, డ్రోన్, శాటిలైట్‌ల ద్వారా ఇసుక తవ్వ కాలు, రవాణా వ్యవస్థపై పర్యవేక్షణ ఉం టుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అభి వృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అంది స్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ, సన్నబి య్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుంచి మందమర్రి, క్యాత నపల్లి, ఇందారం ఇసుక రీచ్ నుంచి జైపూర్, భీమారం, కొల్లూ రు ఇసుక రీచ్ నుంచి కోటపల్లి, చెన్నూరు, వేమనపల్లి ప్రాం తాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందిస్తామని ఈ క్రమం లో ట్రాక్టర్లు, రైతు పొలాల నుం చి సంబంధిత రైతుకు నష్టపరిహారం అంది స్తామన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవా ణాకు పాల్పడితే మొదటిసారి జరిమానా, రెం డవ సారి వాహనం సీజ్ చేయడం ఉంటుం దన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



## వసంత పంచమి వేడుకలకు
# ముఖ్యమంత్రికి ఆహ్వానం

**ముథోల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

వసంత పంచమి వేడుకలకు సీఎంకు ఆహ్వానం.. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే అమ్మవారి పుట్టిన రోజు అయిన శ్రీ పంచమి (వసంత పంచమి) ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. బాసర ఆలయ వైదిక కమిటీ, ఆలయ ఈవో అంజనాదేవి ఈనెల 21 నుండి 23 వరకు జరగబోయే వసంత పంచమి వేడుకలకు బాసరను సందర్శించాల్సిందిగా ఆలయ ఈవో అంజనాదేవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోలోని ఆయన నివాసంలో ఈరోజు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

# సీఎంను కలిసిన కోట్నాక తిరుపతి

**దండేపల్లి, జనవరి 12 (ప్రభాత సమాచారం)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర గిరిజన సహకార కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. కార్పొరేషన్‌పై సీఎంతో మాట్లాడినట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన మేడారం మహాజాతర బ్రోచర్, పోస్టర్ విడుదల కార్యక్రమంలో సీఎం, మంత్రులతో కలిసి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## రేపటి నుంచి మార్కెట్
# యార్డుకు వరుస సెలవులు

**ఆదిలాబాద్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఈనెల 14 నుంచి 16వరకు ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి గజానంద్ ప్రకటనలో తెలిపారు. ఆయా తేదీల్లో సీసీఐ, ప్రైవేట్ పరంగా పత్తి కొనుగోళ్లు ఉండ వని పేర్కొన్నారు. అలాగే 17, 18 (శని, ఆదివారం) సెలవు రోజులు కావడంతో తిరిగి 19నుంచి కొనుగోళ్లు ఉంటాయని తెలిపారు. రైతులు విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**నిర్మల్, జనవరి 12 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 16న శుక్రవారం నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సీఎం సభ కోసం స్థలాన్ని నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీహరి రావుతో కలిసి సోమవారం పరిశీలించారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో గోదావరి నదిపై నిర్మించిన సదర్మట్ బ్యారేజ్ ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బహిరంగ సభలో సీఎం పాల్గొంటారని వివరించారు. ఇందులో జిల్లా ఇంచార్జీలు చంద్రశేఖర్ గౌడ్, రామ్ భూపాల్, మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ తదితరులున్నారు.

